ANDHRA JYOTI. VIJAYAWADA Regd No H. 543

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212. 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	4-88	5-60
మూడు మాసాలకు	14-50	16-50
ఆరు మాసాలకు	29-00	33-00
సంవత్సరానికి	58-00	66-00

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి" పో. బా. నెం. 712 - విజయవాడ - 10.

సంపుటి 14
సంచిక 51

విజయవాడ, ఆగస్టు 21, 1973 మంగళవారం

4 పేజీలు
16 పైసలు

122896

డబ్బుకోసమేనా మా చింత? మార్గదర్శి ఉన్నది మా చింత!
మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాదు * సికింద్రాబాదు * విజయవాడ * విశాఖపట్నం * గుంటూరు

ఇండో-పాకిస్తాన్ చర్చలలో ప్రతిష్టంభన కొనసాగింపు?

"ఏదో ఒక ఫలితంవైపు మొగ్గు" చూపుతున్నట్టు రెండవరోజు సంప్రతింపుల తరువాత హక్సర్ వ్యాఖ్య

లావోస్ ప్రభుత్వంపై తిరుగుబాటు వైఫల్యం

విమాన ప్రమాదంలో మాజీ జనరల్ మా మృతి

వియంటియన్, ఆగస్టు 20— లావోస్ వైమానిక దళం మాజీ ప్రధానాధికారి నాయకత్వాన కొన్ని వేనలు నేటి తెల్లవారుజామున జరిపిన తిరుగుబాటులో రాయల్ లావోషియన్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి చేసిన ప్రయత్నం విఫలమైనట్టు అమెరికన్ ఎంబసీ ప్రతినిధి తెలియచేశారు.

తిరుగుబాటు నాయకుడైన బ్రిగేడియర్ జనరల్ థావో-మా తిరుగుబాటు జరిపిన సమయంలో వియంటియన్ మీదగా తాను నడుపుతున్నట్టి 28 పైలట్-బాంబర్ కూలిపోగా దుర్మరణం చెందినట్టు అయన ప్రకటించారు.

పరిస్థితి ప్రశాంతంగా వున్నదని కూడా అమెరికన్ ఎంబసీ అధికారి చెప్పారు.

లావోస్ ప్రధాని సౌవన్న ఫౌమా ఒక మిలిటరీ రేడియో స్టేషన్‌ద్వారా ఒక ప్రకటన చేశారు. తిరుగుబాటు విఫలమైనదని, కొందరు తిరుగుబాటు నాయకులు పట్టుబడ్డారని అయన తెలియజేశారు.

వియంటియన్ నగరానికి దక్షిణంగా సుమారు పద్నాలుగు కిళ్ళ దూరంలో వున్న జెనాయ్ మోపైకక్షేత్రంపై జనరల్ థావో-మా నేతలు బాంబుల వర్షం కురిపించాయని, కనీసం ఇద్దరు పౌరులు మరణించి వుంటారని లావోస్ అధికారులు చెప్పారు. జెనాయ్-మోపాయిదల మిలిటరీ దళానికి ప్రధాన కేంద్రం.

ప్రిన్స్ సౌవన్న ఫౌమా అయన మంత్రివర్గం పద్నాలుగు జనరల్ థావో-మా దుర్మరణంపాలు కావడానికిముందు, సైనిక స్థావరంలో తమ ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వవర్గాలు తెలియజేశాయి.

మా సేనలలో అధికభాగం మధ్యాహ్నం అయ్యేసరికి థాయిలాండ్‌కు తిరోగమించినట్టు ఎంబసీ అధికారులు చెప్పారు

ప్రిన్స్ సౌవన్న ఫౌమా

సాయుధ బలాల పురోగమనం

మితవాద నాయకుడైన మాజీ లావోషియన్ జనరల్ నాయకత్వాన తిరుగుబాటు జరిగిన తర్వాత కొలదిగంటలలోనే ప్రభుత్వ సేనలరంగంలో ప్రవేశించి తిరుగుబాటుదారుల ఆక్రమణలోవున్న ప్రదేశాలను విమానాశ్రయం దిశగా పురోగమించినట్టు వియంటియన్ నగరశివార్లలో చెదురుమదురుగా పోరాటం చెలరేగినట్టు ప్రత్యక్షసాక్షులద్వారా తెలుస్తున్నది.

తొలివార్తలు

వియంటియన్, ఆగస్టు 20 — లావోషియన్ వైమానికదళం వేకుజామున తిరుగుబాటు జరిగినట్టు ఈ ప్రకటన అభివర్ణించింది.

తొలి వార్తలు ప్రకారం నేటి ఉదయం ఆరు గంటలకు తిరుగుబాటు జరిగింది. రాజధాని నగరంలోని కీలక స్థావరాలను తిరుగుబాటుదారులు ఆక్రమించుకున్నారు

తిరుగుబాటు సేనలకు మాజీ వైమానిక దళం జనరల్ థావో-మా నాయకత్వం వహిస్తున్నట్టు తొలివార్తలు సూచిస్తున్నాయి. వైమానికదళం సభ్యులు బోలెడు మంది. ప్రభుత్వోద్యోగులు తిరుగుబాటులో పాల్గొన్నారు.

బాంకాక్ నుంచి యు పి ఐ ఇలా తెల్పుతున్నది:

లావోషియన్ నేషనల్ రేడియో ద్వారా "రివల్యూషనరీ కమిటీ" చేసిన ప్రకటన ప్రకారం తిరుగుబాటు సేనలు జనరల్ థావో-మా నాయకత్వంలో వున్నాయని. అయన రాయల్‌లావో వైమానిక దళం మాజీ కమాండర్ అని తెలియవచ్చింది. జనరల్ థావో-మా ఇటీవల వరకు థాయిలాండ్‌లో ప్రవాసంలో వున్నాడు.

జనరల్ థావో-మా సేనలు నేటి ఉదయం సుమారు నాలుగు గంటలకు థాయిలాండ్ నుంచి లావోస్‌లో ప్రవేశించినట్టుకూడా ఈ ప్రకటన తెల్పుతున్నది

లావోస్ వైమానికదళం, పోలీస్ మొత్తం జాతిని తమ అదీనంలోకి తీసికొన్నవని ప్రకటిస్తూ ప్రజలందరు ప్రశాంతచిత్తులై మెలగాలని విజ్ఞప్తి చేసినట్టుకూడా ఈ ప్రకటన పేర్కొన్నది

తిరుగుబాటు సైనికదళాలు వియంటియన్‌లోని విమానాశ్రయాన్ని స్వాధీనం చేసికొన్నాయని, పౌరులు బ్రాడ్‌కాస్టింగ్ సేవన్, సేవనల్ ద్వారా తెలిపారు. ఇతర ప్రధాన కార్యాలయాలు కూడా తిరుగుబాటుదారుల వశమైనట్టు ఈ ప్రకటన పేర్కొనింది.

లావోస్ కిష్ట పరిస్థితిలో వున్నదని, ప్రజలు కష్టాలతో కృంగిపోయున్నారని సాయుధ దళాలు ప్రస్తుత పరిస్థితిని సహరించాలనవని మరొక రేడియో ప్రకటన పేర్కొన్నది.

ఎటి హింసగాని, ప్రతిఘటనగాని లేకుండా తిరుగుబాటు జరిగినట్టు ఈ ప్రకటన వైమానికదళం వే దక్కుడి తిరుగుబాటు అభివర్ణించింది.

శ్రీ స్వర్ణసింగ్, శ్రీ ధార్‌లతో పాక్ ప్రతినిధివర్గం నాయకుని సమావేశం

పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అజీజ్ అహ్మద్ నేటి ఉదయం ఇక్కడ ప్రణాళిక మంత్రి శ్రీ డి. పి. ధార్‌ను, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

ఇప్పటికి మొత్తం ఆరు గంటలసేపు చర్చలు కొనసాగినప్పటికీ, ఇండియా, పాకిస్తాన్‌లమధ్య మానవతా సమస్యల పరిష్కారంలో ఎట్టి పురోగతి కనిపించలేదు.

1971 యుద్ధంవల్ల ఎర్పడిన మానవతా సమస్యల పరిష్కారానికి ఉభయదేశాలమధ్య అధికారస్థాయి చర్చలు నేడు రెండవరోజు కూడా కొనసాగినవి.

నేటి సాయంత్రం గంటంబావు చర్చల తరువాత భారత ప్రతినిధివర్గం నాయకులు శ్రీ వి. ఎస్. హక్సర్ మాట్లాడుతూ, చర్చలు ఏదో ఒక ఫలితంవైపు మొగ్గు చూపుతున్నవని వ్యాఖ్యానించారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 20— శ్రీ అజీజ్ అహ్మద్ భారత ప్రధాని శ్రీమతి గాంధీతో చర్చలు జరుపుతారు.

తొలి వార్తలు

ఒక రోజు విరామం పిమ్మట నేడు ఇండో-పాకిస్తాన్ చర్చలు తిరిగి ప్రారంభం కావడానికి ముందు తీవ్రమైన సంతలనం కానవచ్చింది.

ప్రస్తుతం ఇక్కడ భారత, పాకిస్తాన్ ప్రతినిధివర్గాలమధ్య చర్చలు జరుగుతున్న సందర్భంలో ఈ సమావేశాలు జరిగాయి.

శ్రీ అజీజ్ అహ్మద్ మొదటిది శ్రీ ధార్‌తో 90 నిమిషాలపాటు సమావేశం జరిపారు. అయన తర్వాత సౌత్ బ్లాక్‌కు వెళ్ళి అక్కడి శ్రీ స్వర్ణసింగ్‌ను కలుసుకున్నారు;

శ్రీ అజీజ్ అహ్మద్‌తో సమావేశం తర్వాత శ్రీ ధార్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, భారత, పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలు ప్రస్తుతం పరిశీలిస్తున్న విషయాలపై ఉభయ దేశాల దృక్పథాలను పరస్పరం అవగాహన చేసికొనడానికి తాము ప్రయత్నించినట్టు తెలియజేశారు

తాను ప్లానింగ్ కమిషనులో వ్యక్తులను స్వీకరించినప్పటి నుంచి ఆర్థిక వ్యవహారాలపైననే తన దృష్టిని ప్రధానంగా కేంద్రీకరిస్తున్నప్పటికీ తనకు అత్యంత ప్రీతిపాత్రమైన విద్యా శాఖ ఇప్పుడు, పాకిస్తాన్‌ల మధ్య, జాతీయతకు మొత్తం ఉపఖండంలో సుస్థిర శాంతి నెలకొల్పడానికి పాటుపడడానికి విస్తృతవరకు దోహదం అవగాహనను అనుకూలిస్తుందని కొల్పలేదని శ్రీ ధార్ చెప్పారు.

ఈ లక్ష్యంతో నే తాను పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అజీజ్ అహ్మద్‌తో, అయన సహచరులతో చర్చలు జరపడం జరిగింది. శ్రీ ధార్ అన్నారు

ప్రస్తుత చర్చలు వల్ల ఎంతవరకు కాలాలని

(మిగతా 2 వ పేజీలో)

గిద్దలూరులో ప్రభుత్వ ఆసుపత్రికి గవర్నర్ సలహాదారు శ్రీ పరీన్ శంకుస్థాపన చేసినప్పటి చిత్రం

హైకోర్టుచే ప్రైవేటు బస్ ఆపరేటర్ల రిట్‌లు కొట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20— రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి జారీచేసిన నోటీలను సవాలుచేస్తూ రాయలసీమకు చెందిన ప్రైవేటు బస్ ఆపరేటర్లు కొందరు దాఖలు చేసిన రిట్ పిటిషన్లను హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే జస్టిస్ తోట లక్ష్మయ్యలతో గల డివిజన్ బెంచి కొట్టివేసింది.

తాము నడుపుతున్న బస్‌లను ఎందుకు జాతీయంచేయరాదో అర్థంతరం తెలియజేసే విధంగా తనను కలుసుకోవలసిందిగా కొన్ని రోజులు నూచిస్తూ, హోంశాఖ కార్యదర్శి ప్రైవేటు బస్ ఆపరేటర్లకు నోటీసులు జారీ చేశారు.

డివిజన్ బెంచి పిటిషన్లను కొట్టివేస్తూ, ప్రభుత్వ ముసాయిదా పథకాలు రోడ్ ట్రాన్స్‌పోర్టు చట్టం, మోటారు వాహనాల చట్టంలోని అంశాలకు విరుద్ధం కాదని, పిటిషనర్లు ఆరోపించిన విధంగా నోటీసులేవి వ్యాఖ్యానించిన గవర్నరు ద్వారా పంపించిన అధికారం ప్రకారం హోంశాఖ కార్యదర్శికి, అభ్యంతరాలను గురించి వివరణ జరిపే అధికారం వుందనికూడ ఉడ్డీకు పేర్కొన్నారు.

రాయలసీమలో పెక్కు బస్ రూట్లను స్వాధీనంచేసుకోవాలని రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఆశించిన వివరాలు పాలకులు ఎదితిమే దీనికి సంబంధించిన ఎత్తికాలను ప్రభుత్వ గెజెట్‌లో ప్రకటించారు.

పిటిషనరు తమ అభ్యంతరాలను ప్రభుత్వానికి దాఖలు చేశారు. దానిపై ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శిని కలుసుకోవలసిందిగా పిటిషనర్లకు సూచించింది. కాని, అభ్యంతరాలను గురించి వివరణకి హోంశాఖ కార్యదర్శికంటే అధికారిని ఏదాలు చేస్తూ కొందరు అపరేటర్లు రిట్‌లు వేశారు.

మోటారు వాహనాల చట్టంకింద గవర్నరు అధికారాలను తన సలహాదారులకు గాని, హోం కార్యదర్శికిగాని అప్పగించవచ్చునని పేర్కొంటూ హైకోర్టు జడ్జి ఒకరు ఈ పిటిషన్లను స్వీకరించారు.

వర్యవహారంగా గవర్నరు చట్టప్రకారం అభ్యంతరాలను వివరణలనిచ్చిగా హోంశాఖ కార్యదర్శిని అడిగారు. హోం కార్యదర్శి రిట్‌లు వేసిన అపరేటర్లకు నోటీసులు జారీ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా పిజిలెన్సు దాడులు

కడచిన నాలుగురోజులలో

పెక్కు ఆహారధాన్యాల జప్తు

హైదరాబాద్, ఆగస్టు 20— పిజిలెన్స్ విభాగం కడచిన నాలుగు రోజులలో రాష్ట్రవ్యాప్తంగా దాడులుజరిపి ఆహార ధాన్యాలు నిలువలను స్వాధీనంచేసుకుంది ఈ సందర్భంగా ఎనిమిది మంది అరెస్టయ్యారు. ఈ విషయం కిషా భాగం కిందిలచేసిన ప్రకటనద్వారా తెలిసింది.

తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం తాలూకా మూరారి గ్రామంలో మొన్న ఒక రైస్‌మిల్లునుంచి రెండువేల క్వింటాళ్ళ ధాన్యం, 550 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ 1.75 లక్షలు.

అదేరోజు అదిలాబాద్ రైల్వే స్టేషన్‌లో రెండు ప్రయాణీకులనుంచి మహారాష్ట్రకు అక్రమంగా రవాణా అవుతున్న పదిహేనుక్వింటాళ్ల ఆహారధాన్యాలు కూడా స్వాధీనం చేసుకున్నారు.

ఈనెల 17న హైదరాబాద్ జిల్లా సాలూరు వద్ద రాష్ట్ర సరిహద్దులలో అక్రమ రవాణాకు సిద్ధంచేసివుంచిన 17 బస్తాల బియ్యం కూడా కిషా చేశారు. ఈ సందర్భంగా అయిదుగురిని అరెస్టు చేశారు.

రైతులకు ప్రోత్సాహకరంగా గోధుమకు కనీసపు ధర

ముఖ్యమంత్రులతో సంప్రతించినపిదప నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 20— వచ్చే రాబోయే ఎండాకాలంలో గోధుమకు కనీస ధరలను పెంచడం ధరలను ప్రభుత్వం విడిగా ప్రకటిస్తుందని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

శ్రీ మహమ్మద్ షెరీఫ్ అడిగిన ప్రశ్నకు, అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ తన వివరణను మార్కెటుకు వదులు చేయడానికి వ్యవసాయదారులకు ప్రోత్సాహం కలిగించేందుకు "వాస్తవ ధరల వ్యవస్థ" ప్రాధాన్యతను ప్రభుత్వం గుర్తించింది అని షిండే చెప్పారు.

శ్రీ దత్ పాయ్ అడిగిన అనుబంధ ప్రశ్నకు వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ సమాధానం చెబుతూ రాయితీల తరువాత ఆహారధాన్యాల పై వ్యవసాయ ఉత్పత్తుల ధరల విధానం ఎంచడం ఒకేసారి ఇప్పుడే ప్రభుత్వానికి అందలేదని తెలియజేశారు. చివ్వ గోధుమ పంట కనీస ధరలను ముఖ్యమంత్రులతో సంప్రతించి నాగుకు ముందుగానే ప్రకటించడం జరుగుతుందని కూడా అయన చెప్పారు.

శ్రీ బి పి మౌర్య అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, గోధుమ పేకరణ ధర, కొలతలకు సంబంధించి, పేకరణ సమయంలోగాని ప్రకటించడం జరుగుతుందని శ్రీ షిండే తెలియజేశారు.

ధరల వ్యవస్థలో కొంత సర్దుబాటు వుండాలని మంత్రి అంగీకరించారు

గోధుమ దిగుబడి విస్తీర్ణంలో వ్యవసాయ భూములను ప్రభుత్వం దృష్టిలోకి తీసుకోవాలని, రైతులకు ప్రోత్సాహకరంగా వుండే స్థాయిలో ధరలు నిర్ణయించాలని ఎక్కువ పన్నులు సూచించారు.

ఈ సంవత్సరం గోధుమ పేకరణలో వైఫల్యాన్నికూడా పన్నులు ప్రస్తావించారు.

ఈ సంవత్సరం గోధుమ పేకరణ ధర పెంచే సమస్యలేవి శ్రీ షిండే స్పష్టంచేశారు.

అనేకఎకరాల రాజకీయ ప్రధానంత్ పాటు, ఇతర కొందరికూడా ఈ సంవత్సరం మార్కెట్టుకు తక్కువ పరకు రావడానికి తోడ్పడినవని మంత్రి చెప్పారు.

"దాడుల ప్రతిఘటనకు దేశం సిద్ధంగా వున్నది"

పాకిస్తాన్, ఇరాన్‌ల ఆయుధ సేకరణ దృష్ట్యా

రక్షణశాఖ చర్యలపై శ్రీ జగ్‌జీవన్‌రామ్ హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 21— పాకిస్తాన్, ఇరాన్ పెద్ద ఎత్తున ఆయుధాలను సమకూరించుకొన్న వేగంగా ఎర్పడుతున్న పరిస్థితులకు ఎదుర్కొనడానికి దేశాన్ని ప్రభుత్వం సర్వసన్నద్ధం చేసినట్టు రక్షణశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు లోక్‌సభకు తెలియజేశారు.

దేశ రక్షణకు అవసరమైన సకల చర్యలు గైకొనినట్టు, ఎటువంటి దుర్రాక్రమణనైనా ఎదుర్కొనడానికి మన సంసిద్ధతను ప్రభుత్వం సమీక్షిస్తున్నదని అన్నారు

రక్షణ శాఖ పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల సంఘం సమావేశంలో ఆయన అలా హామీ ఇచ్చారు.

పాకిస్తాన్, ఇరాన్ దేశాలు అదునాతనమైన యుద్ధ సామగ్రిని సేకరించడంవల్ల సభ్యులు 'తీవ్రమైన ఆందోళన' వ్యక్తం చేశారు.

ఎటి దురాక్రమణనైనా ఎదుర్కొనడానికి ఇండియా సామర్థ్యాన్ని పెంపొందించవలసిన అవసరాలను ఉద్ఘాటిస్తూ శ్రీ జగజీవన్‌రామ్ ఇలా అన్నారు:

"ఇండియా ఇరాన్‌ల మధ్య ఎత్తులు గాని, అభిప్రాయ భేదాలుగానిలేవు. పైగా రెండు దేశాలమధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు పాతు పోయి వున్నాయి అంతేగాక సంబంధాలలో అవక్రమతులు లేవు ఆర్థిక రంగంలో ఈ సంబంధాలు పెరిగే అవకాశాలుకూడా వున్నాయి.

ఇండియా - ఇరాక్‌ల సహకారం

బాగ్దాద్‌లో చర్చలు

బాగ్దాద్, ఆగస్టు 20 — ఇరాక్ ఇండియాల మధ్య పెట్రోలియం సరఫరా, ఆర్థిక సాంకేతిక సహకారం మున్నగు అంశాలపై లాంఛన పూర్వకమైన చర్చలు సోమవారం ప్రారంభమైనట్టు ఇరాకి వార్తా సంస్థ ప్రకటించింది.

ఇరాక్ ప్రతినిధి వర్గానికి ఇరాకి పెట్రోలియం వ్యవహారాల మంత్రి డాక్టర్ హమ్మాది, భారత బృందానికి డాక్టర్ ఎదూవా నాయకత్వం వహించారు.

వనస్పతి నిల్వలస్వాధీనానికి లాష్కాలకు ఆదేశం

లోకసభలో మంత్రి శ్రీ షేర్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21— కంట్రోలు ధరలకు సమానంగా ఎంపికీ చేయడానికి తమ రాష్ట్రాలలో వి వనస్పతి ఉత్పత్తి దారుల నుంచి మొత్తం నిల్వలను స్వాధీనం చేసుకోవలసిందిని రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్టు వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ షేర్‌సింగ్ నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

వనస్పతి కంట్రోలు ధరలకు మించి అమ్ముతున్నట్టు ప్రభుత్వ దృష్టికి వచ్చిందని అయన అంగీకరించారు. ఈ విషయంలో అవసరతతో వుండవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలకి ఆదేశించినట్టు అయనచెప్పారు.

వేడుకలసమయానికి కొరతవల్ల .5 శాతం ఆవాలు వాడడానికి వనస్పతి ఉత్పత్తిదారులకు అనుమతి ఇచ్చినట్టు అయన వెల్లడించారు.

సాతన పరీక్షల విధానానికి సూత్రాలు

అధ్యయన బృందం సిఫార్సులు

న్యూఢిల్లీ, ఆగస్టు 20— సూతన ఎంపికల విధానానికి ప్రాతిపదికగా ముఖ్యమైన సూత్రాలను విద్య సాంఘిక పక్షాలు శాఖ చే నియమింపబడిన అధ్యయన బృందం నేడు సూచించింది.

ఈ నివేదికను కేంద్ర విద్యా మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నేడు లోకసభలో లిఖితపూర్వక సమాధానంలో పెట్టిందారు

ఈ బృందం తమ నివేదికలో వివిధ యూనివర్శిటీలలో పరీక్షల పద్ధతులను మెరుగుపరిచడానికి ఎలిమెంటరీ సెకండరీ స్థాయి పరీక్షల సంస్కరణకు కూడా ముఖ్యమైన సిఫార్సులు చేసింది

"పరీక్షల సంస్కరణ కార్యక్రమ ఎజండాక "అన్ని నివేదికను రాష్ట్రప్రభుత్వాలకు అందజేసినట్టు శ్రీ హసన్ చెప్పారు.

బొగ్గు గనుల జాతీయకరణ

సవరణ బిల్లు

వంటకు ఉపయోగించే బొగ్గు ఇంధనాల బొగ్గు గనుల జాతీయకరణ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

గనుల మాజీ యజమానులకు

మొత్తంలో ఉద్యోగుల బకాయిలు లగ్గింపు

అధికారాలను పేమెంట్స్ కమిషనరుకు అప్పగించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.

ఆహార పోరాటాలు

దేశంలో వివిధ ప్రాంతాలలో 'ఆహార పోరాటం' సందర్భంగా జరిగిన కొట్లాటలపై ఒక ప్రకటన చేయాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ బెర్డీ నేడు లోకసభలో కోరారు ఈ అల్లర్ల సందర్భంగా ప్రజలను కొట్టారని అయన అన్నారు.

మణిపూర్‌లో

రాష్ట్రపతి పాలన పొడిగింపు

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను 1973 నవంబర్ 14 నుంచి మరి ఆరు నెలపాటు పొడిగించారు. ఈ మేరకు ఒక తీర్మానాన్ని లోకసభ నేడు ఆమోదించింది. ఇట్టి తీర్మానాన్ని రాజ్యసభ ఇదివరకే ఆమోదించి వున్నది.

శ్రీ మాధవరెడ్డి నివేదికను వెల్లడించరట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20— కడప కొత్వాల హత్యకేసు గురించి వ్యాపారమూర్తి శ్రీ మాధవరెడ్డి నివేదికను ప్రభుత్వం బహిరంగపరిచే అవకాశంలేదని తెలుస్తున్నది

ఇతర రహస్య ఎంక్వైరీలు మామూలుగా కాక, ఈ నివేదికను "అతి రహస్య" ఎత్తంగా దాచిపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది

తమ ఈ నిర్ణయం న్యాయమూర్తి శ్రీ మాధవరెడ్డికి కూడా ప్రభుత్వం తెలియజేసినదని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి

న్యూఢిల్లీ ఆగస్టు 0— ఇండియా 26 వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా "దిస్ ఇండియా" అనే పేరుతో పుస్తకాన్ని కేంద్ర విద్యా మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ మొన్న ఇక్కడ విడుదల చేశారు

ఓమ్

AMBICA DURBAR BATHI
Manufacturers: AMBICA CHEMICAL PRODUCTS REGD: ELURU. W.G.Dt. (A.P.) INDIA.
అంబికా దర్బార్ బత్తి

అంబికా వారి ప్రకటన

మా శ్రేయోభిలాషులకు, మా బోడక్కు అయిన అంబికా దర్బారి బత్తి వాడకిపుదార్లకు మా విన్నపము ఎమనగా. మా ఉత్పత్తులకు ఉపయోగించు ముడి సరకుల ధరలు అన్ని విపరీతముగా పెరిగి పోయినందున మేము కొదిగా ధరలు పెంచవలసివచ్చినందులకు చాలా విచారిస్తున్నాము.

అవి ఈ దిగువ ఉదహరించిన రీతిలో గమనించగలరు

15 గ్రా	అంబికా దర్బార్‌బత్తి ప్యాకెట్టుకు	2 పైసలు
30 గ్రా	అంబికా దర్బార్‌బత్తి ప్యాకెట్టుకు	4 పైసలు
60 గ్రా	అంబికా దర్బార్‌బత్తి ప్యాకెట్టుకు	5 పైసలు

ఇంతకుముందు ఉన్న రేట్లపై పై విధముగా 15-8-73 నుండి అంటే పెంపుదల అమలులోనికి వచ్చినది క్వాలిటీలో మేము వాడికిపుదార్లను మోసపుచ్చు ఉద్దేశ్యము లేనందువల్ల పై విధముగా రేట్లు పెంచవలసివచ్చినది. ఎప్పటికప్పటికి అంబికా దర్బారీ బత్తి క్వాలిటీలో నాణ్యత అంతకు పెదింతలు చూపిస్తూనే యుంటాము. మా అంబికా దర్బారీ బత్తి ఉపయోగించువారి అభివృద్ధిని మేము సర్వదా కాంక్షించుతాము.

ఇట్లు,
అంబికా కెమికల్ ప్రోడక్ట్సు
(రిజిష్టరు)
పవరుపేట, ఏలూరు - 1. ఫోన్ : 216.

1973 ఆగస్టు 21 మంగళవారం	1973 ఆగస్టు 22 బుధవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర శ్రావణ బహుళ అష్టమి: రా॥ 12.49 కృత్తిక: రా॥ 11.48 వర్జ్యం: మ॥ 12.20 నుండి 1.59 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర శ్రావణ బహుళ నవమి: రా॥ 10.27 రోహిణి: రా॥ 10.14 వర్జ్యం: ఉ॥ 2.45, రా॥ 3.28

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

"విలంబన తగదు"

మన దేశంలో ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసినప్పుడు వుండే ఉత్సాహం వాటి నిర్మాణంలో కనబడదు. నాలుగు ప్రణాళికల తర్వాత కూడా ఆశించినమేరకు, పెట్టుబడులకు తగినంతగా దేశం పురోభివృద్ధి చెందక పోవడానికి ఇదే కారణం.

మొన్న గిద్దలూరులో ఒక ఆస్పత్రి శంకుస్థాపన సందర్భంలో స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి తాను ఎన్నో శంకుస్థాపనలు చేశానని, వాటిలో కొన్ని రాళ్ళుగానే మిగిలిపోయినవని పేర్కొన్నారు. బహుశా ఇదే అనుభవం ఎందరో మంత్రులకు, మాజీ మంత్రులకు, ఇతర ప్రముఖులకు కలిగివుండవచ్చు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఈ దుర్దశ పట్టలేదనుకోండి. అది చాలవరకు పూర్తి అయినట్టే. కాని, అది ఈ దశకు రావడానికి దాదాపు ఇరవై యేళ్ళు పట్టింది. ఇంకా కొంత పని మిగిలివున్నది. ఈలోగా దానికి మొదట అంచనా వేసిన దానికంటె ఎంతో అధికవ్యయమైంది. ఇక పూర్తిఅయ్యేసరికి మరెంత అదనపు వ్యయం కాగలదో చెప్పలేము.

అయితే, మొన్న గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ ఈ ప్రాజెక్టు మరి మూడు నాలుగేళ్ళలోనే పూర్తి కాగలదని ఆశాభావం వెల్లడించారు. ఇందుకోసం అయిదవ ప్రణాళికలో 80 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఇది హర్షదాయకమే. కాని, కేటాయింపులు జరగడం వేరు, కేటాయించిన నిధులను సక్రమంగా, సకాలంలో మంజూరు చేయడం వేరు. ధనాభావం పేరుతో నిధులను ఎప్పటికప్పుడు మంజూరు చేయకపోవడం వల్లనే, నాగార్జునసాగర్ ప్రాజెక్టును పోలిన పెక్కింటి విషయంలో ఎంతో విలంబన జరుగుతున్నది.

ఇట్టి కాలహరణంవల్ల, ప్రాజెక్టులు సకాలంలో పూర్తిఅయి వాటి ఫలితాలు ప్రజలకు అందుబాటులోనికి రాకపోవడం ముఖ్య నష్టం కాగా, ధరల పెరుగుదలవల్ల మొదట వేసిన అంచనాలు తారుమారై, మొత్తం ప్రాజెక్టు వ్యయం రెండు రెట్లు, మూడు రెట్లు పెరిగిపోవడం వేరొక అనర్థంగా పరిణమిస్తున్నది. వ్యయం పెరిగినకొద్దీ, ధనాభావంవల్ల ప్రాజెక్టులు మరింత ఆలస్యం కావడంతో, ఒక విషవలయంలో చిక్కుకొనడం జరుగుతున్నది. కనీసం నాగార్జునసాగర్‌వంటి బ్రహ్మాండమైన ప్రాజెక్టుల విషయంలోనైనా, అపార ప్రయోజనాలను సమకూర్చగల ప్రాజెక్టుల విషయంలోనైనా ఈ విషవలయాన్ని ఛేదించడానికి గట్టి ప్రయత్నాలు జరగాలి.

నాగార్జునసాగర్ వలెనే మందకొడిగా నడుస్తున్నట్టివి —శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్టు వంటివి— మరికొన్ని రాష్ట్రంలో వున్నాయి. వీటికి తగిన నిధులు కేటాయింపు కావడంలో, మంజూరు కావడంలో శ్రీ సరీన్ శ్రద్ధాసక్తులు వహించగలరని ఆశిస్తున్నాము. అన్ని విధాలుగా వెనుకబడివున్న ఆంధ్రప్రదేశ్ పురోభివృద్ధి దృష్ట్యా వీటి నిర్మాణం విషయంలో మరి విలంబన తగదు.

పెట్రోలియం సరకుల ధర హెచ్చింపు

ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 20— పెట్రోలియం శుద్ధి కర్మాగారాలు దిగుమతి చేసుకొనే క్రూడ్ ఆయిల్ ధర పెరిగిపోగా, ఆ దరమ తటస్థం చేయడానికాను పెట్రోలు, డీజిల్, కిరోసిన్ లైటింగ్, ఫ్యాక్ చేయబడిన బిటుమిన్ ధరలను పెంచాలని ప్రభుత్వం నిశ్చయించినట్టు ప్రభుత్వ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

పెట్రోలియం సరకుల ధరలు ఎప్పటినుంచి అమలులోకి రాగలవో వారం రోజులలో ప్రచురించనున్నట్టు ప్రభుత్వం ఆ ప్రకటనలో పేర్కొన్నది.

పెట్రోలు చిల్లరగా కొనడానికి పది పైసలవంతున పెరుగుతుందని పెట్రోలియం, రసాయన పదార్థాల మంత్రిత్వశాఖ ప్రకటించింది.

స్వయం ఉపాధి కల్పనకు పారిశ్రామిక వాటిక

ఒంగోలు వద్ద శ్రీ సరీన్‌చే శంకుస్థాపన

ఇంటర్మీడియెట్ విద్యార్థులకు గ్రేస్ మార్కులు

అదనంగా వేయిమంది ఉత్తీర్ణులయే అవకాశం

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, ఆగస్టు 20— మే నెలలో జరిగిన ఇంటర్మీడియెట్ పరీక్షలకు హాజరైతప్పిన విద్యార్థులకు ఒక్కొక్కరికి ఎనిమిది గ్రేస్ మార్కులు కలపాలని ఇంటర్మీడియెట్ పరీక్షల బోర్డు నిర్ణయించింది.

ఈ నిర్ణయంవల్ల లోగడ తప్పిన విద్యార్థులలో వేయిమంది కృతార్థులు కాగలరని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

కొన్ని ప్రశ్నాపత్రాలు కఠినంగా వున్నాయని, సిలబస్‌లో లేని పోర్షన్స్ నుంచి ప్రశ్నలు ఇచ్చారని పేర్కొంటూ, గ్రేస్ మార్కులు కలపాలని తప్పిన విద్యార్థులు అందోళన చేస్తున్నారు

నేటి సాయంత్రం విద్యార్థి ప్రతినిధులకు, ప్రభుత్వాధికారులకు మధ్య జరిగిన సమావేశం తదుపరి ఈ నిర్ణయం గురించి తెలిసింది.

(1 వ పేజీ తరువాయి)

తాను మనఃపూర్వకంగా ఆకాంక్షిస్తున్నట్టు శ్రీ అజీజ్ అహమ్మద్‌తో కూడా తాను ఈ విషయాన్నే చెప్పినట్టు శ్రీ ధార్ ప్రకటించారు.

శ్రీ అజీజ్ అహమ్మద్ భారత మంత్రి శ్రీ ధార్‌తో సమావేశం జరిపిన తర్వాత వెళ్ళబోయే ముందు కాబుల్‌లో ఎక్కువ సేపు సాయంత్రం మరల ఆయనను కలుసుకొని, కొంతసేపు మాట్లాడడానికి ప్రయత్నించగలనని చెప్పినట్టు తెలియవచ్చింది.

శ్రీ ధార్, శ్రీ అజీజ్ అహమ్మద్‌ల మధ్య జరిగిన సమావేశానికి పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఆగాషాహి ఇండియా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. పిఠ్ కూడా హాజరైనారు.

శ్రీ అజీజ్ అహమ్మద్ భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణ సింగ్‌తో జరిపిన సమావేశం 75 నిమిషాలు పేరు కొనసాగింది.

తాను శ్రీ స్వర్ణసింగ్‌తో జరిపిన సమావేశం "చాలా సుదీర్ఘమైనదనీ" శ్రీ అహమ్మద్ అభివర్ణించారు.

శ్రీ అజీజ్ అహమ్మద్ భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో కూడా సమావేశాన్ని జరపడానికి తన సంసిద్ధతను ప్రకటించారు. అయితే, ఈ సమావేశానికి ఇంకా తేదీ, కాలం నిర్ణయంకాలేదు.

యుద్ధ ఖైదీల సమస్య: పాక్ దృఢవైఖరి

యుద్ధఖైదీల సమస్యపట్ల పాకిస్తాన్ నేడు దృఢవైఖరి అవలంబిస్తున్నది. అయితే దాని వైఖరిలో కొత్త ఏమీలేదు. లోగడ కూడా ఇలాంటి సమస్య ఉత్పన్నమైనప్పుడు పాకిస్తాన్ ఇప్పటి మాదిరిగానే అనాడు కూడా గట్టిపట్టుదల చూపింది.

ఈ సంఘటన 1948 ఆరంభంలో జరిగింది. ఇండియా, పాకిస్తాన్‌లలో పట్టుబడిన యుద్ధ ఖైదీల మార్పిడి సమస్య ఇంటర్ డొమీనియన్ సభలో చర్చకు వచ్చినప్పుడు పాకిస్తాన్ మొండి వైఖరి ప్రదర్శించింది.

ఇండియాలో ఇంకా బ్రిటీషు రాచరిక చిహ్నం

న్యూఢిల్లీ, ఆగస్టు 20— అదనిక శాస్త్రాల అధ్యయన సంస్థకు స్థానం కల్పించిన సిమ్లాలోని రాష్ట్రపతి నివాసగృహం ప్రధాన ద్వారంపై రాతిలో చెక్కబడిన బ్రిటిషు రాచరికపు చిహ్నం ఇంకా వున్నదని నేడు లోకసభలో విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్‌హసన్ అంగీకరించారు.

"కుట్ర కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు"

డిఫెన్స్ కమిటీ కార్యదర్శుల విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 21— కుట్ర కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల డిఫెన్స్ కమిటీల కార్యదర్శులు శ్రీ పి. వెంకటేశ్వర్లు, శ్రీ ఆర్. సుబ్బారావు రాష్ట్రపతిని కోరారు.

పెండింగ్‌లో వున్న సెషన్స్ (నక్సలైట్స్) కేసుల విచారణకుకూడా మరొక కోర్టు నెలకొల్పాలని వారు సూచించారు

శ్రీకాకుళం జిల్లాకు చెందిన వందలాది గిరిజనులు విచారణలో వున్న క్రమీణగా 1969-10 మంది జైలులో వుంటున్నారని వీరు ఒక సంయుక్త ప్రకటనలో వివరించారు

ప్రాసిక్యూషన్ ఆరోపణలపై మాత్రమే దీర్ఘకాలం జైళ్ళలో వుంచడం అన్యాయమని వీరు పేర్కొన్నారు.

పార్వతీపురం కుట్రకేసు సెషన్స్ కోర్టు విచారణ సెప్టెంబర్‌లో ప్రారంభమయి సంవత్సరంవరకు వుండవచ్చునని, అందువల్ల మిగిలిన సెషన్స్, నక్సలైట్స్ కేసుల విచారణ అంతవరకు వాయిదా వేయాలని అయన సూచించారు.

ఈ ఏడాది వరదలకు 238 మంది దుర్మరణం

38 కోట్ల రూపాయల పంట నష్టమైనట్టు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 20— దేశంలోని వివిధ ప్రాంతాలలో వరదలవల్ల ఇంతవరకు 238 మంది మరణించారు. 38 కోట్ల రూపాయల విలువగల పంటలు నాశనమైనాయి.

ఈ విషయాన్ని నేడు లోకసభలో జరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తెలియజేశారు. శ్రీ పి. గంగాదేవ్ ఇంకా సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ ఆలా అన్నారు.

ఇంతవరకు అందిన సమాచారం ప్రకారం 6 లక్షల 40 వేల హెక్టార్ల ఎగువభూమితో సహా 5 లక్షల 40 వేల హెక్టార్ల భూభాగం వరదమయమై పోయినట్టు, 80 లక్షల మంది బాధలకు గురైనట్టు తెలుస్తున్నదని అన్నారు

వరదల ఆగమన వ్యవస్థల లోపం చెప్పకపోతే నష్టం మరింత దారుణంగా వుండేదని డాక్టర్ రావు తెలియజేశారు.

వరదల గురించి అంచనా వేయడంలోను, ముందు జాగ్రత్తలు గైకొనడంలోను రాష్ట్రాల అధికారులు విఫలమైనారన్న ఆరోపణను అయన ఖండించారు.

జంటనగరాల వార్తలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20— రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తమ పరివారంతో ఈ నెల 25న ఇక్కడికి వస్తారు. ఇక్కడ అయిదు వారాలపాటు విశ్రాంతి తీసుకుంటారు.

ఆర్. టి. సి. ప్రయాణీకులపై సంచారకోర్టుల కేసులు

జంటనగరాలలో సంచార న్యాయస్థానాలు వివిధ నేరాలక్రింద 1,723 మంది బస్ ప్రయాణీకులను విచారించి శిక్షలు విధించాయి ఫుట్‌బోర్డుపై నిలుచోవడం, బస్సు కదులుతుండగా ఎక్కడం, దిగడం, బస్‌లో అనుచిత ప్రవర్తన, టికెట్లులేకుండా ప్రయాణం చేయడంవంటి నేరాలను ఈ కోర్టులు పరిశీలించాయి.

దొంగతనం

బేగంపేట ప్రాంతంలోని మెకడస్ట్ కాలనీలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి కున్వర్‌రాణి ఇంట గతరాత్రి దొంగతనం జరిగి అయిదువేల రూపాయల విలువైన నగలు, నాలుగువేల రూపాయల నగదు ఎత్తుకు పోయారు.

దర్యాప్తును పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ రామలు చేపట్టారు. ఇంతవరకు అరెస్టులు జరుగలేదు.

శ్రీ జగన్నాథాచార్యులు

మణిపూర్, త్రిపురలలో మాజీ అడిషనల్ కమిషనర్ శ్రీ సి. జగన్నాథాచార్యులు మానవులు, జంతువుల కాస్త్రీకి సంబంధించి చికాగోలో జరుగనున్న తొమ్మిదవ అంతర్జాతీయ సదస్సులో పాల్గొనే నిమిత్తం నేడు బయలుదేరి వెళ్ళారు.

జాతీయ రక్షణ దినం

ధరల పెరుగుదల, ఆహార ఎదార్థాల కొరతకు నిరసనగా ఆదివారం కృష్ణాజిల్లా నాయకత్వాన ప్రతిపక్ష పార్టీల సమావేశం నందుకుని ఈ నెల 6వ తేదీన 'జాతీయ రక్షణ దినం' నిర్వహించాలని తెలంగాణ విద్యార్థి సంఘర్ష్ సమితి నిశ్చయించింది.

ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్స్ అసోసియేషన్

ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ల సంఘం అధ్యక్షుడుగా శ్రీ కె. రామకృష్ణ, కార్యదర్శిగా శ్రీ హనుమంతరావు ఎన్నికయ్యారు

సాలార్‌జంగ్ మ్యూజియం ఉద్యోగుల సమ్మె

11 రోజులుగా సమ్మె చేస్తున్న ఉద్యోగుల కోర్కెలను పరిశీలించేందుకు సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు అత్యవసర సమావేశం ఎల్లుండి ఇక్కడ జరుగుతుంది. ఈ సమ్మెవల్ల మ్యూజియం పనివేళలు పక్షమంగా నిర్వహించడంలేదు

250 మంది ఉద్యోగులలో సుమారు అరవై మంది మాత్రం నేటి మధ్యాహ్నం వరకు మ్యూజియం మూసివేశారు.

సవ్య సాహితి

సవ్య సాహితి సమితి ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ ఎం. సి. ఎ హాలులో శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావు రచించిన హౌస్ అరెస్ట్ నవల ఆవిష్కరించారు.

ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి శ్రీ మీనారాయణరావు సభకు అధ్యక్షత వహించారు.

కోయంబత్తూరులో మంచినీటి సరఫరా పథకం కమిషనర్ శిక్షణార్థి నేడు నుంచి నీటిని సప్లయి చేయడానికి సంకల్పించిన అంశాలపై శేఖర్, సమీక్షనాడు ప్రజాస్వామ్య మధ్య ఒప్పందం జరిగినట్టు తిరువేంద్రం వార్త.

రైల్వే ఉద్యోగులకు బోనస్ సమస్య

రాజ్యసభలో శ్రీ మిశ్రా వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20— రైల్వే ఉద్యోగులకు బోనసు చెల్లించే సమస్యపై ప్రభుత్వం నిర్ణయమేమి గైకొనలేదనిరాజ్యసభలో నేడు రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా స్పష్టంచేశారు.

శ్రీ కృష్ణకాంత్, తదితరులు ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రస్తుతం రైల్వే శాఖ నివారితమైనఆర్థిక సమస్యలతో సతమతమై పోతున్నదని అన్నారు.

మూడవ వేతన సంఘం సిఫారసులను యథాతథంగా అమలు పర్చినట్లయితే రైల్వే శాఖకు 46 కోట్ల రూపాయలు అదనపు అవుతుంది; ఈ పరిస్థితిలోబోనస్ చెల్లించాలంటే, బడ్జెట్ అంచనాతో పోల్చి చూస్తే వర్తమాన సంవత్సరంలో ప్రయాణీకులవల్ల రాబడి 22 కోట్ల రూపాయలు తగ్గిపోయిందని శ్రీ మిశ్రా వివరించారు.

"రైల్వే శాఖ దాదాపు క్లిష్టమైన పరిస్థితిలో వుంది. కనుక, ఈ దశలో బోనసు సమస్యపై ఏమీ చెప్పలేము" అని అయన స్పష్టంగా చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ పథకం

దేశంలోని 30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామీణుల ఆరోగ్యానికై ప్రయోగాత్మకంగా ఒక పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నదని ఆరోగ్యశాఖ ఉప మంత్రి శ్రీ కిన్కా లోక్ సభలో నేడు ప్రకటించారు.

ఇంజనీర్లకు మంత్రి విజ్ఞప్తి

పారిశ్రామిక ఉత్పత్తి పడిపోకుండా వుండడానికి విద్యుత్ సరఫరా ముఖ్యం కనుక సమ్మెకు దిగవలదని విద్యుత్ ఇంజనీర్లకు ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు రాజ్యసభలో విజ్ఞప్తి చేశారు.

బీహార్‌లో పడవ మునక

పాట్నా, ఆగస్టు 20— కడచిన శనివారంనాడు గంగానదిలో పడవ పడవ మునిగిపోగా అందులోని 50 మంది ప్రయాణీకులు జాడగాని. ఇప్పటి వరకు ఇద్దరి శవాలు తెలియలేదని ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయం నేడు తెలియజేసింది

"ఢిల్లీ చర్చలు నిర్దిష్టమైన ప్రగతి సాధించగలవు"

పాకిస్తాన్ ప్రధాని భుట్టో ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 19— 1971 యుద్ధంవల్ల ఉపఖండంలో ఉత్పన్నమైన మానవతా సమస్యలను పరిష్కరించి, చుట్టుపెండుకై ప్రస్తుతం ఢిల్లీలో ఇండియా-పాకిస్తాన్ మధ్య జరుగుతున్న అధికారుల చర్చలు "నిర్దిష్టమైన ప్రగతి సాధించగలవన్న ఆశాభావం పాకిస్తాన్ ప్రధాని భుట్టో నేడు వెలిబుచ్చారు.

వరిద బాధిత ప్రాంతాలలో ఎర్పడిన పరిస్థితిగా ఆయన పియూల్‌కోట వద్ద విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా వ్యాఖ్యానించారు.

శాసనోల్లంఘనోద్యమం ప్రారంభించేదుకు ప్రతిపక్షం తీవ్ర కృషి సాగిస్తున్నదనీ, కాని, ప్రభుత్వం కూడా పరిస్థితిని ఎదుర్కొనేందుకు సిద్ధంగానే వున్నదని ఆయన అన్నారు

శ్రీమతి గాంధితో చర్చలకు అజీజ్ నిర్ణయం

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో చర్చించాలన్న వాంఛను పాకిస్తాన్ ప్రతినిధి వర్గం వాయిదావేసి శ్రీ అజీజ్ అహమ్మాది పిలిపించినట్టు తెలుస్తున్నది.

ఈ సమావేశం ఎప్పుడు జరిగేది ఇంకా తేదీ నిర్ణయం కాలేదు

శ్రీ అజీజ్ తనవెంట పాకిస్తాన్ ప్రధాని భుట్టోనుంచి ఏదైనా లేఖను శ్రీమతి గాంధికి అందజేయవున్నదీ, లేనిదీ తెలియడంలేదు

ఇక్కడి జరుగుతున్న ఇండో-పాకిస్తాన్ అధికారుల చర్చలకు ఈరోజు అంతరాయం.

పాకిస్తాన్ ప్రతినిధివర్గం వేరే కార్యక్రమాలలో పాల్గొనకుండా, ఆశోక్ హోటల్‌లోనే ఎక్కువ భాగం మకాంచేసివుంది.

హైదరాబాద్, ఆగస్టు 19— రామగుండం ఎరువుల సంస్థ యాజమాన్యం ఏర్పాటు. కార్యక్రమాలను ఉద్యోగులకు వివరించే నిమిత్తం ద్వైమాస పత్రిక "అన్నపూర్ణ"ను ఇంగ్లీషు, తెలుగు భాషలలో వెలువరించింది

సత్ఫలితాలు ఇవ్వని కొన్ని శంకుస్థాపనలు

గిద్దలూరు, ఆగస్టు 19— తన రాజకీయ జీవితంలో ఎన్నో పందర్భాలలో శంకుస్థాపనలు చేశానని, అయితే, అన్ని సత్ఫలితాలను ఇవ్వలేదని, కొన్ని కేవలం రాళ్ళుగానే మిగిలిపోయాయని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి నేడిక్కడ సభలో క్రి వివరించారు.

30 పడకల అసుపత్రికి ఇక్కడ శంకుస్థాపనచేసే సందర్భంగా నేడు జరిగిన ఉత్సవంలో అయన పాల్గొంటూ పై విధంగా అన్నారు.

శ్రీ సరీన్ ఈ అసుపత్రికి శంకుస్థాపనచేస్తూ ఈ రాయి సత్ఫలితాలను ఇవ్వాలనిని అన్నారు. పంచవర్షంలోగా అసుపత్రి నిర్మాణం పూర్తికావాలన్న ఆశాభావాన్ని అయన వ్యక్తంచేశారు. ఈ అసుపత్రికి అయిదులక్షల రూపాయలు మంజూరయ్యాయి.

హైదరాబాద్‌లో సంచార గ్రంథాలయం

హైదరాబాద్, ఆగస్టు 20— హిమాయత్‌నగర్ సిటీ సెంట్రల్ లైబ్రరి ఆవరణలో మొన్న సాయంత్రం గవర్నర్ పలహారాదు శ్రీ సరీన్ సంచార గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

లక్ష రూపాయల వ్యయంతో ప్రారంభించిన ఈ సంచార గ్రంథాలయం దేశంలో రెండవది.

ఈ గ్రంథాలయం జంట నగరాలలో ప్రతిరోజూ 40 సెంటర్లకు వెడుతుంది. అందులో పాఠ్య పుస్తకాలతో సహా 3 00 పుస్తకాలు వుంటాయి.

హైదరాబాద్ తదితర ముఖ్య నగరాలలో ఉపయోగంలో లైబ్రరీలను మరికొన్ని నెలకొల్పవలసిన అవసరాలు కలవని శ్రీ సరీన్ అన్నారు.

"బియ్యం కోటా పెంచాలి"

విశాఖ వినియోగదారుల సంఘం విజ్ఞప్తి

విశాఖపట్నం, ఆగస్టు 20— చౌక దుకాణాలద్వారా, సూపర్ బజార్‌ద్వారా, బియ్యం కొన్నవారికి ఎక్కువ పప్పులు చేయకపోతే ధరలు తగ్గవని జిల్లా అధికారులకు విశాఖ వినియోగదారుల సంఘం విన్నవించింది

గత ఆదివారంనాడు ఏర్పడిన ఈ సంఘం ప్రస్తుతం పప్పులు చేస్తున్న పరిశ్రమలు, పప్పులు ఏ మాత్రం దొరకక, ధరలపై దాని ప్రభావం ఏమీ ఉండనవని అభిప్రాయపడింది.

ఈ ప్రాంతాలలోని చౌక డిపోలు ఎలా నడుస్తున్నదీ పరిశీలించి, వారం రోజులలో వివరాలు సమర్పించాలని సభ్యులను కోరింది.

సంఘ సభ్యులు జిల్లా కలెక్టరుతో జరిపిన చర్చలలో, జిల్లాకు 30 వేల టన్నుల బియ్యం దిగుమతి చేసుకోడానికి టెండర్ వ్యాపారులకు ఆర్డరు జారీచేసినట్టు ఈ సమస్యకర్తలు పేర్కొన్నారు.

జిల్లాకు 45 వేల టన్నుల కేటాయింపు జరగాలని కోరారు.

ధరల కంటే తక్కువ వున్న పప్పుల ఎగుమతులో జిల్లా అధికారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టరు సంఘ సభ్యులకు వివరించినట్టు తెలుస్తున్నది.

సంఘ కార్యాలయాన్ని సూపర్‌బజార్ వద్ద ఏర్పాటుచేశారు. వినియోగదారులు నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారు.

సంవత్సరం పరిశ్రమపై ఎక్సైజ్ పన్నును సవరించి వసూలించిందని కేంద్రానికి దక్షిణభారత సందరారిమిల్లు యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. మహాలింగం విజ్ఞప్తి చేశారు.

కొత్త ఇంగ్లీషు పుస్తకాలు

పిల్లల సాహిత్యం

ఇండియాలో బాల సాహిత్య సృష్టివల్ల క్రమంగా అంతరి పెరుగుతూ వుండడం హర్షించదగింది. నేషనల్ బుక్ ట్రస్టు, చిల్డ్రన్స్ బుక్ ట్రస్టు, ఇండియా బుక్ హౌస్ ఎడ్యుకేషన్ ట్రస్టు మొదలైన ప్రభుత్వ సంస్థలేకాక, కొన్ని ప్రయివేట్ ప్రచురణ సంస్థలుకూడా ప్రత్యేకంగా పిల్లలకు ఉద్దేశించిన ప్రచురణలను వెలువరిస్తున్నాయి నిజమే. మనకు ఇంకా గ్రిమ్ బ్రదర్సులను లేదనే కొరలను, హాన్స్ యాండర్సన్‌ను పోలిన రచయితలు లేరు. కాని, రచనవ్యాపారం ఏటేటా పెరుగుతున్నది. చిత్రాలతోనూ ముద్రణ స్థాయికూడా క్రమంగా అభివృద్ధి అవుతున్నాయి

ఈ వర్షాకాలమభివృద్ధి బాగా వెలువడిన "ఎలో బుక్స్" ప్రచురణలలో బాగా కనబడుతున్నది. వీటిలో మనోజ్‌దాస్ రచన "ఛేర్స్ ప్రంపెవిల్యాండ్స్" (రెండు రూపాయలు), వగుడా మంజేశ్వర్ రచన "వర్త్ అండ్ గాడ్స్" (మూడు రూపాయలు) "ఎలో బుక్ ఆఫ్ ఫన్" (రెండురూపాయలు) యూనిస్ డి సూజా రచన "హిమాలయన్ ఛేర్స్" (రెండు రూపాయలు), అంజలిపాల్ రచన "డాంకాస్ ఇన్ ఫ్రాస్ స్కూల్‌వర్" (మూడురూపాయలు), కృష్ణ చైతన్య రచన "ది టేల్ ఆఫ్ మాలతి అండ్ మూపవ" (మూడు రూపాయలు), దివిక్ దుబే రచించిన "ఫోక్ టేల్స్ ఫ్రమ్ ది పంజాబ్" (రెండు రూపాయలు), కమలా లక్ష్మణ్ రచించిన "రామన్ ఆఫ్ తెనాలి అండ్ హిజ్ స్టోరీస్" (మూడు రూపాయలు), దొంతంశెట్టి, ఎ. కె. లవంగియా రచించిన "ది స్టోరీ ఆఫ్ ఎలోఫ్ ఆఫ్ బెడ్" (రూపాయన్నర), హరీంద్రనాథ్‌పటేల్ రచించిన "ఎబర్స్ అండ్ ఎగ్స్" (రెండు రూపాయలు) కె. సంపత్‌గిరిరావు రచించిన "స్వరాజ్య" (రెండు రూపాయలు) వున్నాయి.

ఈ పుస్తకాల ప్రచురణతో ఇండియా బుక్ హౌస్ ఎడ్యుకేషన్ ట్రస్టు దేశానికి విజ్ఞానం ఎంతో సేవ చేస్తున్నది. వీటిని "ఇండియా బుక్ హౌస్, 241 డి, ఎన్. రోడ్డు బొంబాయి-1 చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చు

దినవాక్యం

'దౌర్జన్య పద్ధతిలో సమస్య పరిష్కారం కాదు'

అధిక ధరలకు, తిండి గింజల కర్షకులకు పాలక వర్గం పూర్తి బాధ్యత వహించవలసి వుండగా ప్రజలలో ఒక వర్గాన్ని మరొక వర్గం పైకి రెచ్చగొట్టడం ప్రజాస్వామ్య విరుద్ధం.

ప్రజాస్వామ్య వజ్రాలు, మానవత్వ తీవ్రవాదులు. మేధావులు ఒకే ఐక్య సంఘటనగా ఎర్పడి ఆహార సమస్య, అర్థిక సమస్యలపై ప్రజలను సమీకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆహార గిడ్డంగుల వద్ద సత్యాగ్రహాలను నిర్వహించాలి.

ధాన్యాన్ని, పప్పులు, నూనె మొదలయిన నిత్య జీవితావసర వస్తువులను ప్రభుత్వమే నూటికి మూడుపాళ్ల లాభాల నుంచి కొనుగోలుచేసి వర్తకులకు సరఫరా చేయాలి బియ్యం కిలో 85 పైసలకు మాత్రమే అమ్మాలి. ఇతర పప్పులు, నూనె, జీవితావసర వస్తువులకు కనీస ధరలను నిర్ణయించి ప్రకటించాలి.

పెద్ద వ్యాపారులకు ముఖ్యంగా ఆహార ధాన్యాలను నిల్వచేసే గిడ్డంగులకు బ్యాంకులు ఇచ్చే అప్పులను నిరవధికంగా నిలిపివేయాలి

టి. కె. బిపిన్‌చంద్రపాల్,
వ్యవసాయక అధ్యక్షుడు, ఆంధ్ర యువకసేన.
డాక్టర్ కె. కె. సత్యనారాయణ,
దక్షిణ భారత ప్రజాస్వామ్య పరిరక్షణ సమస్య సన్నాహక సంఘం కార్యదర్శి

రాశిఫలం

21-8-1973 మంగళవారం

శ్రీ ప్రమాదీచ శ్రావణ బహుళ అష్టమి మంగళవారం కృత్తికా నక్షత్రం. అవమాలు వర్జ్యములు. మొదలయిన అన్ని ప్రధాన కృత్యములకు మంచిరోజు.

మేషం: ధైర్యంతో మీ కార్యక్రమాలను నాగించండి కొందరు మీ దారికి అడ్డు తగిలడానికి ప్రయత్నించినా, మీరు అ అడ్డంకులను దాటుకుంటారు. డబ్బు సమృద్ధి

వృషభం: ప్రోత్సాహకరం. [illegible] రోజు అన్ని పనులు. చాలా [illegible]. శ్రద్ధతోనూ నెరవేరుతాయి. [illegible] రాబడి బాగుంటుంది కుటుంబంలో సంతోష కార్యాలు జరుగుతాయి.

మిథునం: సహనంతో వుండడంవల్ల మీరు మీ ప్రయత్నాలను అనుకూలంగా నాడించుకొంటారు. ప్రత్యర్థులు పొందుతారు వ్యవహారాలలో గెలుస్తారు. మంచి మిత్రులు దొరుకుతారు.

కర్కాటకం: అన్ని పందర్భాలలోను, దిబ్బే ముఖ్యంగా ఆలోచించవద్దు. అయితే, [illegible] మిగిలిన ఇరువురు పైన పట్టుకొనడం మంచిదికాదు. వృత్తిలో ప్రోత్సాహం.

సింహం: మీ గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ఇతరుల శక్తి సామర్థ్యాలు మీ మీద ఏ మాత్రం పనిచేయవు మీరు ఇతరులను లొంగదీసుకొంటారు

కన్య: ఈ రోజు అప్పులు అధికం. ధనాదాయం ఎక్కువ వృద్ధికరంగా వుండదు. బంధు మిత్రుల తాకిడి యెక్కువ. కుటుంబ విషయాలలో అశాంతి.

తుల: ఈరోజు చాలా వ్యతిరేకంగా కనబడుతుంది. మీమాట యోగ్యమయినా ఒప్పుకొనేవారు కనబడరు. ఆస్తి, నగలు మొదలయినవి కొంటారు. పట్టుదల కాస్త.

వృశ్చికం: మాటలలోనే సంయమంలో మంచి చెలామణీ సంపాదించుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో ఈ రోజు ఆదాయం పెరుగుతుంది. స్వజనంతో తగాదాలు.

ధనుస్సు: కలిసిన సమయాన విషయాన్నికూడా సౌమ్యమయిన రీతిలో చెప్పగలుగుతారు. వ్యాపారాలలో రోజు మొత్తం మీద లాభకరం. తెలియకుండా దుబారా అప్పులు చేస్తారు.

మకరం: కుటుంబంలో అతి దొరకని సమస్యలు చాలా ఉత్పన్నమవుతాయి. వ్యవహారంలో కూడా మొండి ధోరణి కనబడుతుంది. డబ్బు రాబడి బాగుంటుంది.

కుంభం: కుటుంబంలో అనారోగ్యం మొదలయి

ఇండోర్‌లో కర్ఫ్యూ

ఇండోర్, ఆగస్టు 19 — నేటి రాత్రి 12-30 గంటల నుంచి ఈ నెల 21వ తేదీ ఆదివారం గంటల వరకు పట్టణంలో తిరిగి కర్ఫ్యూ విధించారు.

దౌర్జన్యవాతావరణం గుంపు నేడు నగర పోస్టాఫీసు ప్రధాన ద్వారాన్ని పడగొట్టి. మునిసిపల్ పోస్టాఫీసును తగులబెట్టారు.

పోలీసులు. అగ్నిమాపకదళం వచ్చాలానికి వచ్చి మంటలను అదుపులోనికి తెచ్చాయి

ఈ సంఘటనల అనంతరం కర్ఫ్యూ విధించారు.

ప్రకటన

ఈ జిల్లా 1973-74 (1383 ఫస్లీ) అబ్కారీ శిలా మరియు సారాయి దుకాణములు హక్కులకు తేదీ 8-9-73 మంగళవారం 13-9-73 వరకు టౌన్‌హాల్ విజయవాడలో జరుగగలవు. హక్కులకు పాల్గొనదలచిన వర్తకులు మెహతిమమ్ అబ్కారీ కార్యాలయము నుండి తమకు కావలసిన వివరములు తెలిసికొనవచ్చును.

ఇట్లు,
మెహతిమమ్ అబ్కారి
జిల్లా విజయవాడ.

నోటీసు

మా కాకినాడలోను మరియు శ్రేయోభిలాషులకు ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా వరంగల్లు కి వెళ్ళినట్లు. హైదరాబాద్ బ్రాంచి కి లు కలెక్టరు అయిన శ్రీ. నారాయణ్ మరియు వరంగల్ బ్రాంచి సీనియర్ అసిస్టెంట్ అయిన టి. కృష్ణారావు వారియర్ మా సర్వీసులో లేరు. వారికి ఎవరైనా ఎట్టి లావాదేవీలు పెట్టుకున్నచో వారి స్వంత బాధ్యత-వే అగునని మరియు అలాంటి లావాదేవీలు మమ్ములను ఏ విధంగాను బైండు చేయజాలవని తెలియపర్చుచున్నాము. మేనేజింగ్ డైరెక్టర్,

ఉమా ఇన్‌వెస్టుమెంట్సు (ప్రై) లిమిటెడ్.
రిజిష్టర్డు ఆఫీసు: బొంబాయి.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు:
నెం. 6, స్మిత్‌రోడ్, మద్రాసు-2.

సౌత్ ఈస్టర్న్ రైల్వే టెండర్లు

కిరిబిలోని ఆర్డినరీ యార్డ్ నిర్మాణ సందర్భంగా బెచిలో రిసెప్షన్‌యార్డ్ (2×15'-0" స్లాబ్)లో నెం. 12 వరకిన విస్తరణ మరియు 12050 నుంచి 12800 వరకుగల లైనేజ్ 13100 నుంచి 14350 వరకుగల లైనేజ్ సిక్ లైన్లు మొత్తలైన వాటికి సంబంధించిన పట్టిపని కార్యక్రమ నిర్వహణకు సీలువేసిన టెండర్లు (టెండరు నోటీసు నెం.8/BC/DCE/WAT/73) కోరబడుచున్నవి.

సమలయోక్క సుమారు విలువ రూ. 7,17 000/- ఎర్నెస్టుమనీ మరియు సెక్యూరిటీ డిపాజిట్టు రూ. 14,340/-

టెండర్లు క్రిందపేర్కొన్నవారి కార్యాలయములో 25-9-1973 తేదీ 15-00 గం. లకు తీసికొనబడి అదేరోజు 15-30 గం. లకు తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లను. ఈ క్రింద తెలిపిన కార్యాలయంలో. 25-9-1973వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట లోపల అపీసు పనిచేసే ఎప్పుడైనా. వాల్తేర్ రైల్వే డివిజనల్ పే మాస్టర్ కార్యాలయంలో రు. 10/- (వాపసు చేయబడదు) ఎం.ఓ ద్వారాగాని లేక వ్యయంగా గాని డిపాజిట్టు చెల్లించినట్టు వాడు ఇచ్చే రసీదుమీదుగా పొందవచ్చును

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్
(కన్‌స్ట్రక్షన్)/వాల్తేరు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయము

టెండరు నోటీసు

(పశువుల దాణా)

లాం పశువుల పారం సైట్టుగారు ఈ దిగువ పట్టికలో పేర్కొనబడిన పశువుల దాణా సరఫరాకు సీలువేసిన టెండర్లు కొరకు పిలుచుచున్నారు.

1. జొన్నలు	47	టన్నులు
2. వేరుశనగపిండి	27	"
3. తవుడు	18	"
4. మినరల్ మిక్చరు	2½	"
5. ఉప్పు	1½	"
6. మొక్కజొన్నలు	2	"
7. చేపపొట్టు	400	kgs

టెండర్లు ది 5-9-73 సాయంత్రం 2.00 గంటల వరకు స్వీకరింపబడును. అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు టెండర్లు చూచి ఖరారు చేయబడును. భాగాలవారీగా టెండరుదారులు ది. 15-9-73 లోపల పైన పేర్కొనబడిన పూర్తి మొత్తము పడుకులు సమర్పించవలయును. టెండరు ఫారములు తదితర వివరములు పైట్టెస్టుగారి ఆఫీసులో. 3/-చెల్లించి ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును. ఇట్లు.

(సం) కె. నరసయ్యనాయుడు,
పైట్టెస్టు ఇన్‌చార్జి. అనిమల్ హస్బెండ్రీ కోఆర్డినేటెడ్ రీసెర్చి ప్రాజెక్టు అనిమల్ హస్బెండ్రీ, తేదీ 14-8-73 లాంఫాం, గుంటూరు-2.

"ప్రత్యేకరాష్ట్రం కోసం పోరాటం ఇప్పుడు వలదు"

—ఆచార్య రంగా విజ్ఞప్తి

విజయవాడ ఆగస్టు 19— ప్రత్యేక రాష్ట్ర సిద్ధికై త్యాగాలుచేసిన వారందరిని మనం సమకరించి చేపరకు. పరిస్థితి సమయంలో గాంధేయ పద్ధతులలో సత్యాగ్రహానికి ప్రజలను సమాయత్తంచేసే వరకు తరిగి ప్రత్యేకాంధ్ర రాష్ట్రోద్యమం పోరాటం గురించి మాట్లాడవలదని ప్రొఫెసర్ ఎన్. జి. రంగా నేడిక్కడొక ఇంటర్వ్యూలో అన్నారు.

జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ప్రత్యేక రాష్ట్రకాంగ్రెస్ కార్యాచరణ పథకం కార్యవర్గం. పర్యవేక్షణ సమావేశం ఈ సమస్యను కూలంకషంగా పరిశీలించాలని ఆయన కోరారు.

ఇందుకు ప్రజలను సంసిద్ధులను చేయాలని అన్నారు.

రాష్ట్ర విభజనను కోరుతూ అక్టోబర్ రెండవ తేదీనుంచి సత్యాగ్రహం ప్రారంభించాలని ప్రత్యేక రాష్ట్రవాద కాంగ్రెస్ నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రకటించి వున్నారు.

ప్రధాన మంత్రితో ఈ క్లిష్ట సమయంలో సహకరించి తోడ్పడవలసిందని. ఆగస్టు 15వ ప్రజలను కోరుతూ తాను విడుదల ప్రకటనను వివరించవలసిందిగా కోరగా శ్రీ రంగా. ప్రస్తుత పరిస్థితికి రెండుకోణాలు వున్నవని, ఒకటి ఆర్థికమైనది. రెండవది రాజకీయపరమైనదని అన్నారు.

సంగ్రహ వార్తలు

లక్నో. ఆగస్టు 19— కత్తి. బ్లాక్ మార్కెట్. కంటగొండితనం తదితర విషయాలు చూసే విధిగం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ శరదూయాదవ్ నేడు సూచించారు.

అవినీతి. కత్తి. బ్లాక్‌మార్కెట్ కేసులను విచారించే విధిగం ప్రజా న్యాయస్థానాలను నెలకొల్పాలని కూడా ఆయన సూచించారు.

నాంఫెన్‌లో ప్రేలుళ్ళు

నాంఫెన్, ఆగస్టు 19— నాంఫెన్ నగరం మధ్యలో నేడు బాంబు ప్రేలుళ్లవల్ల పెక్కుమంది మరణించారు. కమ్యూనిస్టుల నాయకత్వాన ఈ ప్రేలుళ్ళు జరిగాయి. ఈ సందర్భంగా అయిదుగురు మరణించారు. 25 మందికి గాయాలు తగిలాయి.

మోసానికి యత్నం

న్యూఢిల్లీ. ఆగస్టు 19— ఏజీడీలో ప్రముఖ వర్తకుడుగా చెప్పుకుంటున్న ఒక వ్యక్తి ఢిల్లీ హర్షమెంటు వీధిలోని పేట్ బ్యాంక్‌ను అయిదు లక్షల మేరకు మోసం చేయడానికి విఫలయత్నం చేసినట్టు పోలీసులు తెలిపారు.

పురుషోత్తం అన్న అతడు ఢిల్లీలో తాను వుంటున్న హోటల్ బిల్లు చెల్లించకుండా ఒక చీటీఇచ్చి అధ్యక్షమైపోయాడట. పేట్ బ్యాంకు ఇచ్చినట్టుగా అతడు అయిదు లక్షల రూపాయల చెక్కును ఢిల్లీ పేట్ బ్యాంకుకు ఇచ్చాడట. అయితే. పేర్కొన అతని పేరుతో అక్కౌంట్ లేనట్టు దర్యాప్తులో తేలింది.

ఇంజనీర్ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 19— ప్రస్తుతం సస్పెన్షన్‌లోవున్న నలుగురు విద్యాశాఖ మంత్రి అధ్యక్షుడు శ్రీ హర్షవర్ధన్‌గారు తిరిగి ఉద్యోగంలోనికి తీసుకోవాలని తూర్పు ఇండియా విద్యుత్ ఇంజనీర్ల సమాఖ్య, ఉత్తర ఇండియా ఇంజనీర్ల సమాఖ్య. దేశ ఇంజనీర్ల సంఘం కోరాయి.

పాకిస్తాన్‌కు చైనా సాయం

టోక్యో, ఆగస్టు 19— పాకిస్తాన్‌లో వరదబాధితులకు చైనా రెడ్‌క్రాస్ పది లక్షల యువాన్‌లు (రు. 37.5 లక్షలు) నగదుగాను, అంతే కిమ్మతుగల మందులు, వస్త్రాలు తదితర వరవరాలు చేయడానికి నిశ్చయించిందని పీకింగ్ రేడియో నేడు తెలియజేసింది.

ఢిల్లీలో మహిళల ప్రదర్శన

న్యూఢిల్లీ. ఆగస్టు 19— ధరల పెరుగుదల. నిరుద్యోగం అంతగొండితనానికి వ్యతిరేకంగా ఢిల్లీ ప్రదేశ్ జనసంఘానికి చెందిన 500 మంది మహిళలు నేడు రాష్ట్రపతి భవన్ ఎదుట ప్రదర్శన జరిపారు.

ధరలను నిరోధించాలని కోరుతూ ఎడుగురు వర్తకులతో కూడిన ప్రతినిధివర్గం రాష్ట్రపతికి విజ్ఞప్తి పత్రం సమర్పించింది.

భద్రతా దళం గస్తీ

కలకత్తా, ఆగస్టు 19— పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ సరిహద్దు పొడవునా సరిహద్దు భద్రతాదళం. రాష్ట్ర పోలీసుల సహాయంతో దొంగ రవాణాదారులను పట్టుకునే కార్యక్రమం ప్రారంభించినట్టు అధికారులు నేడిక్కడ తెలిపారు.

రాడార్ల ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 19— 400 కిలోమీటర్ల లోపల విమానాల రాకపోకలను గురించి తెలియజేయగల మూడు రాడార్లను ఢిల్లీ, బొంబాయి. మద్రాసు విమానాశ్రయాలలో ఈ సంవత్సరాంతానికి ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే ఎడాదికి కలకత్తాలో కూడా ఇట్టి రాడార్ ఏర్పాటు చేస్తారు.

బాల్యంలో పత్రికలు అమ్మిన మంత్రి

బరోడా. ఆగస్టు 20— బరోడా నగర వీధులలో బాల్యంలో పత్రికలు అమ్ముకొనినవ్యక్తి నేడు గుజరాత్‌కు మంత్రిగా వున్నారు.

ఆయన గుజరాత్ కార్మిక మంత్రి శ్రీ మగన్‌భాయ్ బరోట్. బరోడా యూనివర్సిటీలో చదివారు.

తాను జీవితాన్ని పత్రికలు అమ్ముకొని ప్రారంభించి, తరువాత కార్మిక ఉద్యమంలోకి వచ్చినట్టు ఆయన చెప్పారు.

దేవా బ్యాంకి ఉద్యోగుల అఖిలభారత వార్షిక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ ఈ విషయం నిన్న ఆయన తెలియజేశారు.

గుడివాడ వద్ద మూడు ఎరువులలారీల పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ. ఆగస్టు 19— స్థానిక రెవిన్యూ శాఖ అధికారులు తహసీల్దార్ శ్రీ వి. వాసుదేవయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సాగిస్తున్న మూడు ఎరువుల లారీలను గతరాత్రి స్వాధీనం చేసుకున్నారు.

గుడివాడ-పామర్రు మధ్య ఈ దాడి జరిగింది. లారీలలో అమోనియం సల్ఫేట్. అమోనియం నత్రేట్. ఇంకా ఇతర రసాయనిక ఎరువుల బస్తాలు కలవని. ఒక్కొక్క లారీలో రెండు వందల బస్తాల వరకు వరకు వున్నట్టు తెలుస్తున్నది.

ఇటువంటి అత్యవసర దాడులవల్ల ధాన్యం తదితర నిత్య జీవితావసర వస్తువుల ధరలు 20 నుంచి 30 శాతం వరకు పడిపోయాయి.

ఇదేవిధమైన దాడులు మరి కొంతకాలం కొనసాగితే నిత్య జీవితావసర వస్తువుల ధరలు మరింతగా తగ్గగలవని ప్రజలు భావిస్తున్నారు.

రాజస్థాన్‌లో భారీ వర్షాలు : 12 మంది దుర్మరణం

రొమ్ములోతు నీటిలో ఢిల్లీ, అహమ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్

జైపూర్. ఆగస్టు 20 — మార్వార్ జంక్షన్ అబూరోడ్ మధ్య నిన్న అహమ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్ నీటిలో చిక్కుకొని పోవడంతో సుమారు పెయ్యమంది ప్రయాణికులు చిక్కులో పడిపోయారు

ఆ ప్రాంతంలో కురివర్షం పడిన పరిణామంగా రైలుకట్టకు గండ్లు ఏర్పడంతో రైలు రొమ్ములోతు నీటిలో ఆగిపోయింది.

భారత వైమానికదళానికి చెందిన హెలికాప్టర్లు జోధ్‌పూర్ నుంచి వచ్చి పెక్కుమంది ప్రయాణికులకు ఆహారపు పొట్లాలు జారవిడిచాయి.

రైలు మొన్న సాయంత్రం ఢిల్లీ నుంచి బయలుదేరింది.

సోమేశ్వర్ స్టేషన్ రైలు-రోడ్డు మార్గాలతో సంబంధం లేకుండా పోయినట్టు నిన్న బాగా పొద్దుపోయిన తరువాత అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

బార్మర్ జిల్లాలో భారీ వర్షాలు పరిణామంగా ఇళ్ళు కూలడంవల్ల కనీసం 12 మంది చనిపోయారు.

బ్రాహ్మణి, వైతరణి నదులకు వరదలు

భువనేశ్వర్, ఆగస్టు 20— కడచిన 48 గంటలలో భారీ వర్షాల పరిణామంగా ఒరిస్సాలో బ్రహ్మణీనది ప్రమాదస్థాయిని దాటిపోయింది. వైతరణీ కూడా వేగంగా పొంగుతున్నది.

రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధికి అయిదవ ప్రణాళికలో 14 కోట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 20— అయిదవ ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజనుల ఆర్థికాభివృద్ధి నిమిత్తం 14 కోట్ల మేరకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.

రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధికి అయిదు కోట్లు వార్షిక ప్రణాళికలో కేటాయించినట్టు గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ కమలా మనోహరరావు నిన్న ప్రకటించారు.

అయిదవ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలోని ప్రతి గిరిజన పనుంబాలకి అభివృద్ధి పథకం వర్తింపజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

తమిళనాడు ప్రభుత్వం కేంద్రం విధ్యలకు ఇచ్చే తన కోటామంచి ఎడు వేల ఉన్నుల నియ్యాన్ని కేరళకు మళ్ళించడానికి అనుమతించవలసిందిగా కేంద్రాన్ని కోరినట్టు తిరువేంద్రం వార్త.



ఇండో-పాక్ అధికారుల సమావేశంలో పాల్గొనడానికి న్యూఢిల్లీ వచ్చిన పాక్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ అజీజ్ అహమ్మద్‌కు భారతీయ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ పి.ఎన్. హక్సార్ స్వాగత మిచ్చినప్పటి ఫొటో

రాష్ట్రపతి పేర మూడువేల ఎకరాలలో హరిజన కాలనీ

రాష్ట్రంలో త్వరలో ఏర్పాటు: సరీన్ వెల్లడి

ఒంగోలు. ఆగస్టు 20— మూడువేల ఎకరాలలో 25 లక్షలరూపాయల వ్యయంతో రాష్ట్రపతిపేరిట ఒక పెద్దకాలనీ రాష్ట్రంలో త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు గవర్నరు పట్టాదారు శ్రీ హెచ్. సి. సరీన్ నిన్న అనుమలంపేడు వద్ద జరిగిన సభలో ప్రసంగిస్తూ చెప్పారు. ఆ కాలనీ బహుశా ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేయవచ్చునని ఆయన సూచనప్రాయంగా చెప్పారు.

హరిజనుల కోసం 2,18,000 రూపాయల వ్యయంతో 80 ఇళ్ళు నిర్మించిన ఎస్. బి. సి. హౌసింగ్ కాలనీకి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ విషయం వెల్లడించారు. ఈ కాలనీ అభివృద్ధి కాలనీగా అభివృద్ధి చెందాలని ఆకాంక్ష వెలిబుచ్చారు.

బలహీనవర్గాలు అభివృద్ధి చెందనిదే దేశం పురోగతి చెందలేదని శ్రీ సరీన్ చెప్పారు

రాష్ట్రంలోని హరిజన కాలనీలలో వుంటున్నవారిలో ప్రతి కాలనీలోనూ అర్హత కలిగిన 10 కుటుంబాలు వారికి 15 వేల రూపాయల విలువ చేసే 10 గేదెలను ప్రభుత్వం సప్లయి చేస్తుందని అందులో 50 శాతం ఋణం ప్రాతిపదికన ఇస్తుందని శ్రీ సరీన్ గుర్తుచేశారు.

వ్యయం ఉపాధికల్పనకు అదుకోట్ల రూపాయలు ఖర్చుచేయడం జరుగుతుందని. బలహీనవర్గాలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

ఆ ఉత్సవ సభకు అసెంబ్లీ స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

కలెక్టర్ శ్రీ టి. ఆర్. ప్రసాద్ కూడా సభలో ప్రసంగించారు. శ్రీ రంగారెడ్డి ఈ కాలనీకి అయిదేల రూపాయలు విరాళంగా ఇచ్చినట్టు కాకుండా. 11 వేల రూపాయలు విరాళంగా వసూలుచేయడంలో కూడా తోడ్పడ్డారు.

జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. భాస్కరరెడ్డి వందన సమర్పణ చేశారు.

హరిజనులకు పట్టాలు ప్రదానం

ప్రకాశంజిల్లా పొదిలివద్ద గిరిజన పనుంబాలకు నిన్న పాయంత్రం శ్రీ సరీన్ ఇళ్ళ స్థలాలకు పట్టాలు వంచి పెట్టారు.

శ్రీ సరీన్ ప్రకాశం జిల్లాలో పర్యటించినప్పుడు అనేక గ్రామాలలో ప్రజలు చాకడిరోలు పెట్టారని. కిలో బియ్యం ఒక రూపాయికి అమ్మారని. నాగార్జునసాగర్ కాలువను ప్రకాశంజిల్లాకు పొడిగించాలని కోరుతూ అనేక విజ్ఞప్తి పత్రాలు సమర్పించారు.

ప్రకాశం హరిజన కాలనీ

గుండ్ల పమ్ముదంవద్ద ప్రకాశం హరిజన కాలనీకి శ్రీ సరీన్ నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

ఈ కాలనీలో 61 ఇళ్ళు నిర్మించారు.

తూర్పుగోదావరిలో బావుల త్రవ్వకానికి 82 వేలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఆగస్టు 20— కొత్తపేట. పెద్దాపురం. పెండ్రపూడి. కోడుకొండ బాక్స్‌లో మంచినీటి బావుల త్రవ్వకానికి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షనాయి సంఘం ఇటీవల ఇక్కడ సమావేశమై 82000 రూపాయలు మంజూరు చేసింది.

సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ రంగాచారి అధ్యక్షత వహించారు.

పామర్రుకోట. పెండ్రపూడి. కాళ్ళరేవు మండలాలలోని మత్స్యకారుల కాలనీలలో మంచినీటి సౌకర్యాలకు తొమ్మిది వేల మంజూరుచేసింది.

జిల్లాలో పర్మకారులకు ఋణాలకింద 2500 రూపాయలు మంజూరుచేసింది.

పంజాబ్ మంత్రి మృతి

చండీఘర్, ఆగస్టు 19— పంజాబ్ ఆహార, పౌరసరఫరాల శాఖ పేట్ మంత్రి గియాన్‌చంద్ కర్యందా నేటి సాయంత్రం ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు.

రాష్ట్ర గవర్నర్‌తో శ్రీ పి. వి. చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20— మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు 15 మంది కాంగ్రెస్ శాసనసభ్యులతో మొన్న గవర్నరు శ్రీ దేవకాంత్ బరువాకు, రాష్ట్రంలోను, రాజధానిలోను దరల పరిస్థితి గురించి వివరిస్తూ విజ్ఞప్తిపత్రం సమర్పించారు కొన్ని పరిష్కారం మార్గాలను కూడా ఆయన సూచించారు.

విజ్ఞప్తి పత్రంపై సంతకాలు చేసినవారిలో ఈ క్రిందివారున్నారు. శ్రీయుతులు టి. అంజయ్య. కె. ప్రభాకరరెడ్డి డాక్టరు దేవానందరావు. కృష్ణారావు నారాయణ్, ఎస్. లక్ష్మీనారాయణ. నాగం కృష్ణారావు. సయ్యద్ రహ్మత్ అలీ. అహ్మదుల్లాఖాద్రి. అబుయూనస్. టి. గోవిందసింగ్. ఎస్. మధుసూదన్‌రెడ్డి. శ్రీమతి రాజమణిదేవి. శ్రీమతి సుమిత్రాదేవి.

3.10 లక్షల టన్నుల బియ్యం పేరరింది నప్పటికీ. కొన్ని జిల్లాలలో భూస్వాములవద్ద ఇంకా బియ్యం నిల్వఉంటాయని ఆ విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు.

75 శాతం మిలు లెవీ వసూళ్ళను పెట్టు మిగులు జిల్లాలలో బలవంతంగా అమలు జరపవలసివస్తే వారన్నారు. కొరత ప్రాంతాలకు మిగిలిన తగినంత నిల్వలు సేకరించడానికి ఇంకా అవకాశం వుందని వారు తెలిపారు

ప్రస్తుత పేరరణ లక్ష్యాన్ని పెంచాలని. మిల్లులనుంచి లెవీ ధాన్యాన్ని బదిలీతంగా, సక్రమంగా పేరరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర-కర్ణాటక సాధు సమ్మేళనం

మూడురోజులపాటు నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, ఆగస్టు 20—అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా బొమ్మక్కనల్లి పర్వేశ్వర వదనం ఆవరణలో మూడురోజుల పాటు ఆంధ్ర-కర్ణాటక సాధు సమ్మేళనం జరిగినది. కాశీహాసి శ్రీ శుకబ్రహ్మాశ్రమం వ్యవస్థాపకులు స్వామి విద్యా ప్రకాశానందగిరి దీనిని ప్రారంభించారు.

స్వామి వదానంద. స్వామి స్వరూపానంద. స్వామి విద్యానంద; స్వామి ప్రబోధానంద. స్వామి రామకృష్ణానంద. స్వామి త్రిదానంద. మాతా విరించానందగిరి తదితరులు వారి వరలలో ఉపన్యసించారు.

రెండవరోజు సమ్మేళనం స్వామి విద్యాప్రకాశానంద అధ్యక్షతన జరిగినది. స్వామి నిర్మలానందగిరి. స్వామి జడేశ్వర. స్వామి కృష్ణానంద. శ్రీ దక్షిణామూర్తి స్వామి విద్యానంద. బ్రహ్మచారి బ్రహ్మదేవ్. శ్రీ సీతారామరాజు ఉపన్యసించారు.

ముగింపు సభకు స్వామి బ్రహ్మానంద అధ్యక్షత వహించారు. స్వామి శివానంద భారతి. స్వామి నారాయణానందగిరి సభలో మాట్లాడారు.

సమ్మేళనం ఆహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ జయంతి లక్ష్మయ్య సాధు పుంగవులకు కానుకలను సమర్పించారు. సదస్సును నిర్వహించిన పర్వేశ్వరానందను సభలో సన్మానించారు.

విద్యుత్ ఇంజనీర్లకు శ్రీ కె.ఎల్.రావు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 20 — దేశక్షేమానికి హానికలిగించే ఎడతెగ్గ తీసుకోవద్దని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు గత రాత్రి విద్యుత్ ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ఉత్పత్తి పెంచడంకు తమ శక్తికొద్దీ కృషిచేయాలని కోరారు.

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంనుంచి ప్రసంగిస్తూ. ఇంజనీర్లు దేశపరిస్థితులను గమనించి తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

లెఫ్టినెంట్ జనరల్ సుందరరావుకు సైనిక దళాల వీడ్కోలు

సికిందరాబాదు ఇ. ఎం. ఇ. సెంటర్‌లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20— కర్నల్ కమాండెంట్ ఎలక్ట్రికల్ మెకానికల్ ఇంజనీరింగ్ సెంటర్ డైరెక్టర్ లెఫ్టినెంట్ జనరల్ సి. సుందరరావు తన వీడ్కోలు సందర్భంగా నేడు ఇక్కడ జరిగిన పరేడ్‌లో ఇంతకాలం తనతో సహకరించిన జవానులకు వారి కుటుంబ సభ్యులకు హార్దికాభినందనలు తెలియచేశారు.

తన వీడ్కోలు సందర్భంగా ఆయన శ్రీమతి రాజాం సుందరరావుతోకలసి నేడు సికిందరాబాదులోని ఇ ఎం.ఇ. సెంటర్ సంస్థలను తనిఖీచేసి సందర్శించడానికి వచ్చారు.

ఆయన గౌరవార్థం ఇ. ఎం. ఇ. సెంటర్‌లో స్వీకరణ పరేడ్ జరిగింది.

తరువాత లెఫ్టినెంట్ జనరల్ సుందరరావు ఇ. ఎం. ఇ. వార్ మెమోరియల్‌వద్ద పుష్పగుచ్ఛాన్ని వుంచి యుద్ధవీరులకు జోహార్లు అర్పించారు.

శ్రీ సుందరరావు అక్కడినుంచి తిరిగి వెళ్ళడానికి ముందు అధికారులు ఉద్యోగులు ఆయన సైనిక లాంఛనాలతో సగౌరవంగా వీడ్కోలు ఇచ్చారు.

ఈ సందర్భంగా సైనిక దళాలు బొలారం నుంచి విమానాశ్రయం వరకు బాడుతూరి విలువడ్డాయి.

లెఫ్టినెంట్ జనరల్ శ్రీ సి. సుందరరావును అందంగా అలంకరించిన తావులేని జీపులో తీసుకొని వెళ్ళారు.

ఆ వాహనాన్ని ఇ. ఎం. ఇ. సెంటర్ అధికారులు. ఉద్యోగులు సైనికదళాలవారు లాగారు.

లెఫ్టినెంట్ జనరల్ సి. సుందరరావు పదవీ విరమణ చేసిన తరువాత ఆయన నివాసభవనంలో వి భాగ్ హెచ్ వెపన్స్‌ప్లేస్ సంస్థ జనరల్ మేనేజరుగా నియుక్తులవుతారు.

ఇ.ఎం.ఇ. సెంటర్‌లో కొనసాగిన పరేడ్‌కు కమాండెంట్ కల్నల్ ఓ.పి. భాటియా నాయకత్వం వహించారు.

లెఫ్టినెంట్ జనరల్ శ్రీ సుందరరావు ఈ రాష్ట్రానికి చెందినవారు.

లెఫ్టినెంట్ జనరల్ రావు. రాష్ట్రపతికి గౌరవ ఆర్మీ ఎ. డి. సి. గా వున్నారు.

శ్రీ సుందరరావు 1943 ఆగస్టు 29వ సైనిక శాఖ కమిషన్డ్ అధికారిగా నియమితులైనారు. ఎలక్ట్రికల్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం డైరెక్టరు పదవిని కర్తవ్యం చేసిన యువ అధికారులలో ఆయన ఒకరు

1967 లో ఆయన మేజర్ జనరల్ హోదాకు ప్రమోట్ అయి ఇ.ఎం.ఇ. టెక్నికల్ గ్రూప్ కమాండర్‌గా నియమితులయ్యారు.

శ్రీ రావు 1970 జూలై నెలలో లెఫ్టినెంట్ జనరల్ హోదాకు ప్రమోట్ అయి. కాశ్మీర్ ఎలక్ట్రికల్. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం డైరెక్టరు పదవి బాధ్యతలను స్వీకరించారు.

లెఫ్టినెంట్ జనరల్ సుందరరావు మంచి క్రీడాకారుడుగాను. 'షికార్' గాను పేరు పొందారు.

ఆయన ఇ.ఎం.ఇ. షిల్లింగ్ అవార్డు యేవన్‌కు కమోడోర్‌గాను. అఖిలభారత యూనిగ్ అసోసియేషన్‌కు ఉపాధ్యక్షుడుగాను వున్నారు. ఆయన క్రికెట్. టెన్నిస్ క్రీడలలో ఆరితేరిన వ్యక్తి.

21 న నెల్లూరు జిల్లాలో శ్రీ సరీన్ కార్యక్రమం

నెల్లూరు, ఆగస్టు 20—గవర్నర్ సరోజినీదేవి శ్రీ హెచ్. సి. సరీన్ 21 వ తేదీ ఆదివారం 7.15 గంటలకు ఇక్కడ జిల్లా పరిషత్తు హాలులో జరిగే సభలో వ్యవసాయ ఉపాధికల్పన పథకం క్రింద. దుర్బల వర్గాలవారికి. ఆర్థిక సహాయం చేయడానికి ఉద్దేశించిన కాంక్రీట్ ఉత్పత్తిశాల సహకారాన్ని ప్రారంభిస్తారు.

తరువాత జొన్నలకొత్తపాలెం సొసైటీ పద్యులకు వృత్తికి ఉపయోగించే పని ముందు సంపత్తి చేస్తారు.

మహిళల కొపరేటివ్ సొసైటి పద్యులకు ఆర్థిక సహాయం అందిచేస్తారు. యానాది వారికి సంబంధించిన దిక్షాత్రవర్గ కోపరేటివ్ సొసైటి పద్యులకు రిక్షాలను, సంపత్తి చేస్తారు. పన్నకాడు రైతులకు సంపు పెటు ఖరీదు చేసుకొనడానికై వారికి ఋణాలను, దుర్బలవర్గాల వారికి ఋణాలను సంపత్తి చేసారు అనంతరం గెజిటెడ్ ఆఫీస్ క్లబ్‌కు కంటస్థాపన చేసి జరీ ఉత్పత్తికై సంస్థకు ప్రారంభోత్సవం చేస్తారు.

తరువాత నెల్లూరులో వేవనల్ హార్డ్‌వేర్ ఇండస్ట్రీకి ప్రారంభోత్సవం చేసి ఇక్కడికి 16 మైళ్ళ దూరానవున్న మనుబోలుకు వెళతారు. మనుబోలులో జిల్లా పరిషత్తు హైస్కూలు భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు.

చిల్లకూరుమండలాని రాజేంద్ర నగర్ ఎస్. టి ఎం. టి. హౌసింగ్ కాలనీకి ప్రారంభోత్సవం చేసి పాడి పశువులను సంపత్తి చేస్తారు. రజకుల సొసైటి పద్యులకు కిట్స్ సంపత్తి పెట్టి వ్యయం నేత వని వారికి ఉపాధి కల్పన పథకం క్రింద ఋణాలను సంపత్తి చేస్తారు. తర్వాత సూళ్ళూరుపేటకు వెళ్ళి అక్కడి హరిజనులకు గిరిజనులకు ఇళ్ళను సంపత్తి పెడతారు.

అనంతరం సూళ్ళూరుపేట మండి మద్రాసుకు వెడతారు.

రాజమండ్రిలో రిలే నిరాహార దీక్షలు

ప్రతి వార్డులో సూపర్ బజారు శాఖల ఏర్పాటుకై

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి. ఆగస్టు 20—రాజమండ్రి పట్టణంలోని ప్రతి మున

డా॥ రాయ్
సుప్రసిద్ధ గరుడ నివారణ నిపుణులు

ఆనందము లేనిదే జీవితము లేదు

ప్రపంచములో ఎంతోమంది స్త్రీలు-పురుషులు దేవము, సౌందర్యము ఉండికూడ బలహీనత ఉండడమువల్ల జీవితమునుండి ముఖ్యమైన సుఖమును పొందలేక పోతున్నారు. మా యొక్క 23 సంవత్సరాల అనుభవంతో తయారుచేసిన మందులవలన జీవితంయొక్క సంపూర్ణసుఖమును పొందండి. వరముల బలహీనత విద్యుచ్ఛక్తి యంత్రములచే బాగుచేయబడును.

సంప్రదించువేళలు : ఉ॥ 8.00 నుండి 1.00 వరకు సా॥ 4.00 నుండి 9.30

రాయ్ మెడికల్ హాల్ అలంకార్ టాకీస్ ఎదుట. విజయవాడ-3, ఫోన్ 74658 (ఆదివారంరోజు కూడ తెరచి వుంచబడును)

చిట్ టెండరు నోటీసు

నెం. 5855/-5/73.

ఈ దిగువ పుహరించబడిన మార్గములలో పాలసేకరణ కేంద్రముల నుండి పాలను రవాణా చేయుటకు నిలు చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

క్ర. నెం.	మార్గము	రాను. పోను దూరము ఒక ట్రిప్పుకు మైలురాయి కి. మీటరు	ట్రిప్పులు
1.	దొడ్డిపట్ల-భీమవరం	122 కి.మి.	2
2.	తేళ్లపోడు-కొంపర్వు-హనుమాన్ జంక్షన్	106 కి.మీ.	2
3.	ముదునూరు-మూలకొండ-గుడ్డవల్లేరు	99 కి.మీ.	2
4.	మంగళపురం-పామర్రు	99 కి.మీ.	2
5.	కైకలూరు-గుడ్డవల్లేరు	123 కి.మీ.	2
6.	ఆగిరిపల్లి-విజయవాడ	112 కి.మీ.	2
7.	అమరావతి-విజయవాడ	169 కి.మి.	2
8.	కొల్లిపర-అంగలకుదురు	160 కి.మీ.	2

షరతులు: దరావతు సొమ్ము కట్టని టెండరులు అంగీకరించబడవు. మరియు దానిని గురించిన వివరములు చేరవలసిన చిరునామా:

టెండరు ఫారములు. పెడ్యూలు, జనరల్ మేనేజరు. సంయుక్త పాల పథకము. విజయవాడ వారి ఆఫీసులో రూ. 5-15 అణాల అయిదు రూపాయల ఎడ్వాన్సు పైసలు మాత్రము చెల్లించి పొందవలయును. టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలులేదు. మరియు దానిలోనికి చిల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

టెండరు ఫారముతోపాటు 1. రూ. 1,000/-అణాల వెయ్యి రూపాయల మాత్రము ప్రభుత్వ ఖజానాలో రిసిప్టు దినాజట్టుక్రింద జమచేసిన ఖజానా 2. సాల్వెన్సీ సర్టిఫికెట్, 3. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లను జతపరచవలెను.

టెండరును ఎట్టి కారణములు తెలుపకయే రద్దు చేయుటకుగాని, అమ్ము గడువును, అందుకొను గడువును తెలియజేయుటకు కన్నుండిన గడువులను గాని, మరల పేడదనందు ప్రకటించకయే పొడిగించుటకు జనరల్ మేనేజరు సర్వ హక్కులు కలిగియున్నారు.

1 టెండరు ఫారములు అమ్ముగడువు తేదీ 27-8-73 సా. 4-00 గం. వరకు
2 నీలుచేసిన టెండరు అందుకొనుగడువు తేదీ 28-8-73 సా 3.30 గం. వరకు
3 టెండరు తెరచుటకు గడువు తేదీ 28-8-73 సా 4.00 గం. వరకు

కె. రామకృష్ణారావు,
జనరల్ మేనేజరు.
పాలపోడి కర్మాగారము, విజయవాడ-9.

ఆంధ్రప్రదేశ్ ఫైరు సర్వీసు డిపార్టుమెంటు వేలము నోటీసు

ఆంధ్రప్రదేశ్ ఫైరు సర్వీసు డిపార్టుమెంటుకు చెందిన ఈ దిగువ పనికిరాని వస్తువులు బహిరంగవేలంలో రీజనల్ ఫైరు ఆఫీసరు, సెంట్రలు రీజియన్, హైదరాబాదు వారిచే, ఫైరు సర్వీసు సెంట్రల్ వర్క్‌షాపు, సంతోషనగర్, హైదరాబాదు-500016 లో 3-9-1973 తేదీ ఉదయం 11.00 గంటలకు విక్రయించబడును.

1. వైర్‌లెస్ కంట్రోల్ కారు A P X 3091 } వర్కింగు కండిషనులో వున్నది
ఎవరో లెట్ 1946 మోడల్
2. ఫైరింజను ఎంపు ట్రక్ కొచ్ 1941 మోడల్ APV 317
3 ఫైరు టెండరు, హార్కు 1957 మోడల్ APP 2724

ఈ బండ్లు వర్క్‌షాపు-ఇన్-చార్జి వారి అనుమతితో, సెంట్రల్ వర్క్ షాపు సంతోషనగర్, హైదరాబాదు 500016 నందు పని దినములన్నింటిలో ఉ॥ 11.00 గంటలు మొదలు 15.00 గంటల వరకు పరిశీలించవచ్చును.

పాట దారులచే గమని వలసిన వేలము షరతులు

1. పనికిరాదని త్రోసివేయబడిన బండ్లు సెంట్రలీ వర్క్‌షాపు ఫైరు సర్వీసు, సంతోషనగర్, హైదరాబాదు-500016 నందు వుంచబడివున్నవి.
2. వేలముపాట ఫైరు సర్వీసు, సెంట్రలీ వర్క్‌షాపు, సంతోషనగర్, హైదరాబాదు 500016 నందు పని దినములన్నింటిలో ఉ॥ 11.00 గంటలు మొదలు 15.00 గంటల వరకు జరగును.
3. వేలములో పాల్గొన దలచిన వారు ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము క్రింద రు. 500/-లు (అయిదువందల రూపాయలు మాత్రం డిజిటలి ఫైరు ఆఫీసరు, సెంట్రల్ రీజియన్, హైదరాబాదువారి వద్ద వేలము తేదీనాడు చెల్లించి రసీదును పొందవలెను. ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్మును చెల్లించినవారు మాత్రమే ఈ వేలము పాటయందు పాల్గొనుటకు అర్హులు.
4. హెచ్చు పాటదారు వెంటనే అత్యటి కక్కడనే పాట మొత్తములో 25% మొత్తము డిపాజిట్ చేయవలెను
5. వేలము పూర్తిఅయిన వెంటనే పాట మొత్తములో పైన చెప్పబడిన 25% చెల్లించని పాటదారు ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము తుటకుపుచుకొనుటయేగాక, ఈ బండు మరల పాటకు పెట్టబడి, వాటదారు చెల్లించక పోవుటవలన ప్రభుత్వమునకు కలుగు నష్టమును వారు వార్షిక భర్తీ చేయవలసిన న్యాయ వసూలు చేయబడును.
6 వేలముపాట మొత్తముండి చెల్లించబడిన ఎర్నెస్టు సొమ్ము మినహాయించి, విలంబన ప్రకారము ఎస్టిమేటు అయిన పైన్ని అమ్మకపు పన్ను చేర్చి వచ్చిన మొత్తము పొందిన పాటదారు తనకు వారు జరుగుము చేయబడినట్లు తెలియజేయబడిన ఒక వారములోగా చెల్లించవలెను అట్లు చేయనిచో అందు చెల్లించిన ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము తుటకము చేసికొనబడి మరల వేలము వేయబడును. ఇట్టి మరల వేలం వేయబడిన ప్రభుత్వమునకు వచ్చిన నష్టము అతనినుండి రాబట్టుకొనబడును వేలము తగిన అధికారియొక్క ఆమోదమునకు లోబడి ఉండవలెను. కాబట్టి వేలము తగిన అధికారిచే ఆమోదింపబడిన తదుపరితనే వేలము వేయబడిన బండిని వేలముదారునకు స్వాధీనం చేయబడును.
7. పాటలో పాల్గొనిన ఇతర పాటదారులు నుండి తీసికొనబడిన ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము వేలముపాట పూర్తిఅయిన వెంటనే (హెచ్చు పాటదారుని సొమ్ముతప్ప) వారివద్ద రసీదు పుచ్చుకొని, తిప్పి ఇచ్చివేయబడును
8. పై షరతులన్నియు మార్పు చేయబడుటకు లోబడియున్నవి. వేలముపాట ప్రారంభించుటకు ముందుగా, అవసరమైనచో, ప్రభుత్వముయొక్క అధిక అనుకూలత కొరకై మరికొన్ని షరతులు అదనంగా కలుపబడవచ్చును.
9. వేలముపాట తేదీనుండి హెచ్చు పాటదారునకు బండి స్వాధీనం చేయబడు తేదీ వరకుగల మధ్యకాలములో బండ్లకు కలిగిన నష్టములకు యేదైనా నష్టమొస్తే లేక చెడిపోగాని జరిగినయెడల అందుకు ఈ డిపార్టుమెంటు యేమాత్రము బాధ్యత వహించదు.

(టి. హెచ్. రంగారావు)
పని డైరెక్టరు, ఫైరు సర్వీసెస్, ఎ. పి.
హైదరాబాదు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-10, Editor Narla Venkateswara Rao

నాగార్జునసాగర్ వద్ద అణువిద్యుత్ కేంద్రం

నిపుణులు సూచించినట్లు శ్రీ కె.ఎల్. రావు వెల్లడి

తిరుపతి, ఆగస్టు 20 — విద్యుచ్ఛక్తి తలసరి వాడకంలో ఆంధ్రప్రదేశ్ అనేక రాష్ట్రాలకంటే వెనుకబడివుందని కేంద్ర విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ శాఖ మంత్రి డాక్టరు కె. ఎల్. రావు ఇన్న ఇక్కడ చెప్పారు.

పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో తలసరి వాడకం 55 కాగా మహారాష్ట్ర, తమిళనాడువంటి రాష్ట్రాలలో 200 వుందని, అయినా భవిష్యత్ అవసరాలు దృష్టిలో పెట్టుకొని ఆ రాష్ట్రాలు అధికోత్పత్తికి ప్రణాళికలు వేస్తున్నాయని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జల సహకంగా 950 మెగావాట్ల విద్యుత్ అవసరంకాగా, 650 మెగావాట్లు మాత్రం ఉత్పత్తి అవుతున్నది. అయినప్పటికీ వచ్చే ఎనిమిదేళ్లకాలంలో రాష్ట్రానికి, సంవత్సరానికి 15 శాతం ఎక్కువ కావాలని అంచనా వేసినప్పటికీ, 1400 మెగావాట్ల విద్యుత్ అవసరమని మంత్రి చెప్పారు.

విద్యుత్ కొరతవల్లనే ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతి, పారిశ్రామిక రంగం లేవి కాకుండా, వ్యవసాయరంగంలో కూడా కుంటుపడుతున్నదని డాక్టరు రావు అన్నారు.

ఈ సందర్భంగా, రాష్ట్రంలో అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వం కోర్కెను ప్రస్తావించి, అటువంటి కేంద్రాన్ని నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై ఏర్పాటు చేయవచ్చునని నిపుణుల సంఘం సూచించిందని, ఆ విషయంపై ఇంకా నిర్ణయం చేయలేదని కేంద్రమంత్రి చెప్పారు.

కొత్తగూడెం వద్ద నిర్మాణంలో వున్న రెండవ థర్మల్ విద్యుత్ యూనిట్‌గా, 110 మెగావాట్ల ఉత్పత్తి శక్తిగల మరి రెండు యూనిట్లు త్వరలో ప్రారంభింపబడనున్నట్లు ఆయన చెప్పారు. నీటిమట్టపర్వున్న 400 మెగావాట్ల విద్యుత్ కేంద్రం నిర్మాణం త్వరితం చేయడం జరుగుతుందన్నారు.

మరొక 400 మెగావాట్ల విద్యుత్ కేంద్రం విజయవాడ వద్ద ప్రారంభించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఒక్కొక్కటి 50 మెగావాట్ల ఉత్పత్తి శక్తిగల రెండు యూనిట్లు పంపోచ్ ఎడమకాలువ నాగార్జున సాగర్ వద్ద నిర్మించడం జరుగుతుందని. అత్యవసర సందర్భాలలో వినియోగించడానికి హైదరాబాద్, పరిసర పట్టణాలవద్ద ఒక్కొక్కటి 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పవచ్చునని సూచించారు.

నెహ్రూ శంకుస్థాపన చేసినప్పటికి, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం పూర్తికానందుకు డాక్టరు రావు విచారం వ్యక్తం చేశారు. ఇందువల్ల ప్రాజెక్టువ్యయంకూడా పెరుగుతున్నదన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి పథకాలలో పెద్దకోత

న్యూఢిల్లీ, ఆగస్టు 20 — ఈ ఏడాది అయిదు లక్షలమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్న కేంద్రం పథకం ఆర్థిక కారణాలవల్ల అమలు జరుపుకోవచ్చునని తెలుస్తున్నది.

కేంద్ర మంత్రివర్గం చేపట్టిన ఆర్థిక చర్యల మూలంగా ఈ పథకం సవరణలు మందిగిందాయి.

రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక సహాయానికి సంబంధించి కూడా కేంద్రం కోత విధించనున్నది.

గత డిసెంబరులో విధానసభ కాంగ్రెస్ సమావేశాల అనంతరం ఈ ఏడాది అయిదు లక్షల అదనపు ఉద్యోగాలు కల్పించనున్నట్లు ప్రణాళికా సంఘం ప్రకటించింది. ఈ పథకంకింద అయిదవ ప్రణాళికలో 25 లక్షల మందికి అదనంగా ఉపాధి చూపించవలసి వుంది.

దీనికిగాను ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ ఈ ఏడాది వందకోటు కేటాయించాడు.

కేంద్ర మంత్రివర్గం ఆర్థిక చర్యలలో భాగంగా 40 కోట్ల రూపాయలు అదా చేయాలని అడుగుతున్నది.

24న బంద్‌కు ట్రేడ్ యూనియన్‌ల మద్దతు

హైదరాబాద్ సమావేశం నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 20 — ధరల పెరుగుదలకు నిరసనగా ఈ నెల 24న రాష్ట్రవ్యాపిత 'బంద్' జరపాలన్న అఖిలపక్ష కార్యాచరణ సమితి పిలుపుకు మద్దతు ఇవ్వాలని నిన్న ఇక్కడ జరిగిన వివిధ ట్రేడ్ యూనియన్‌ల సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది.

ధరల నిదానం, అక్రమ నిల్వదార్లు, బ్లాక్ మార్కెటీరు పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరిని కూడా సమావేశం ఖండించింది. చౌక డిపోల ద్వారా నిత్యావసర వస్తువులు సరఫరాచేయాలని సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

పత్రికల ధర హెచ్చింపు సమస్య

శ్రీ గుజ్రాల్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20. పత్రికల ధరను పెంచడం సమర్థనీయం కాకపోతే ఏ మాత్రం పెంచడానికి ప్రభుత్వం అంగీకరించబోదని సమాచార శాఖ సహాయ మంత్రి శ్రీ గుజ్రాల్ ఇన్న ఇక్కడ స్పష్టంచేశారు.

అఖిలభారత పత్రికా సంపాదకుల సదస్సు ప్రసంగిస్తూ కలకత్తాలో 1972లో కొన్ని పత్రికలు ధరలు పెంచినందుకు వచ్చిన అందోళనను ప్రస్తావించారు. అప్పుడు ఆ పత్రికల ధర కంట్రోలు పట్టంలో పేర్కొన్న ధరలను మించివున్నాయని అన్నారు.

తప్పక చూడండి!
విజయవాడ: వినోదాల్లో
152 వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తాత-మనవడు
నిర్మాత: కె. రాఘవ
కథ, మాటలు, స్క్రీనప్లే-దర్శకత్వం: వాసిరి నాగాయణబాబు
తారకరామ థియేటర్

చూడండి!
'బెజ్జెలి కెపురం' అందించిన శ్రీబాలయ్య సమర్పించు మరొక ఉత్తమ కథా చిత్రం!
అమృతా ఫిలింస్
నేరము శిక్ష
దర్శకత్వం: కె. విశ్వనాథ్

వైద్య నిపుణుల రాక!

చర్మ వ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్.ఎం.పి. (ఇండి) ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, పక్షవాతం, ఆస్త్మా, దగ్గు, రొమ్ముకానం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించేవేళలు : ఉ॥ 8 నుండి సా॥ 4 వరకు—సంప్రదింపునకు ఫీజు రు. 3-00

21	రాజమండ్రి — శాంతి విలాస్, మెయిన్ రోడ్
22	తాడేపల్లిగూడెం—శాంతివిలాస్, రైల్వేస్టేషన్ ఎదురుగా.
23	విజయవాడ—మోడరన్ కేఫ్, సామూరగంబాక్.
24	గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25	పరసరావుపేట — శ్రీనివాస లాడ్జి, కాలూకా ఆఫీసు వద్ద
26	ఒంగోలు—హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్.
27	నెల్లూరు — శ్రీ కోమల లాడ్జి, జె. పి. పీఠ.
28	తిరుపతి—హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ వద్ద.
29	చిత్తూరు—ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హై రోడ్డు.

Karthikeya Vaidyasalai,
PALAINI P. O. Tamil Nadu.

డాక్టర్లకు ఐ.ఎ.ఎస్. హోదా

న్యూఢిల్లీ, ఆగస్టు 20 — వేతన సంఘ సిఫారసులను ఆమోదించేముందు డాక్టర్లకు ఐ. ఎ. ఎస్. హోదా కల్పించాలని ఉన్నత స్థాయి ప్రతినిధివర్గం ప్రభుత్వానికి విన్నవించి వేసింది

24 ఆగస్టు విడుదల!

విజయవాడ — రేవేమహాల్ A/c
వైజాగ్ — జగదాంబ
గుంటూరు — రంగమహాల్
కాకినాడ — క్రౌన్‌టాకీస్
రాజమండ్రి — వీరభద్ర పిక్చర్ పాలస్
పలూరు — వేదరాజ్ థియేటర్, (ప్రారంభ చిత్రం)

తపస్వి చూడండి!
విజయవాడ: వినోదాల్లో
152 వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తాత-మనవడు
నిర్మాత: కె. రాఘవ
కథ, మాటలు, స్క్రీనప్లే-దర్శకత్వం: వాసిరి నాగాయణబాబు
తారకరామ థియేటర్

తపస్వి
సమర్పణ
విజయానంద్
నటన
S.V. రంగారావు
శ్రీకాకుళం రమణారావు
సినీ నటులతో
GOLDEN

పండు వెన్నెల పానుపు చేసి పైటకొంగును వీవన వీచి వేడి ముద్దులు కానుక చేతురా చూడండి!
అంజలీ పిక్చర్స్ కంబైన్స్
భక్త తుకారాం
నిర్మాత: చి. మధుసూదనరావు
దర్శకత్వం: ఆదినారాయణరావు
అక్కినేని

తణుకు గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

R c No. 549/73 Dated 16-8-73

ఎస్సీమ గోదావరి జిల్లా తణుకు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసరు వారిచే 1973-74 సంవత్సరమునకు పంచాయతీ ట్రాక్టర్లకు కావలసిన అయిల్సు సప్లయిచేయుటకు నిలు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది 4-9-73వ తేదీ సాయంత్రము గం॥ 4.00ల వరకు తణుకు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసరువారిచే స్వీకరింపబడి అదేరోజున గం. 4.30 లకు టెండర్లు సమక్షమున తెరువబడును. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

క్ర॥ నెం॥	వివరములు
1.	1973-74 సంవత్సరమునకు పంచాయతీ ట్రాక్టర్లకు కావలసిన H.S.D oil, C. oil, E. gine oil, Distilled Water మరియు Greeze సప్లయి చేయుటకు

(సం) కె. లక్ష్మీపతిరావు,
స్పెషల్ ఆఫీసరు.

5¾ శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1985

జారీ విలువ రూ. 100 శాతం

ఋణ సేకరణ 1973 ఆగస్టు 27న ప్రారంభమవుతుంది.

సుమారు రూ 11.75 కోట్ల మొత్తం వసూలుకాగానే నోటిను లేకుండానే ఋణ సేకరణ నిలిపివేయబడుతుంది ఎట్టి పరిస్థితిలోనూ 1973 ఆగస్టు 31న పనివేళ ముగింపు సమయాన్ని మించి ఋణ సేకరణ జరగదు.

దిగువ పేర్కొన్న కార్యాలయాలలో ఋణ సేకరణకు దరఖాస్తులు స్వీకరించబడతాయి :

ఎ. అహ్మదాబాదు, బెంగుళూరు బొంబాయి (పోర్టు మరియు బైకుల్లా) కలకత్తా హైదరాబాదు (సైఫాబాదు, సికింద్రాబాద్ రోడ్, నెం. 6-1-66 బిల్డింగు కాన్పూరు, మద్రాసు నాగపూరు న్యూఢిల్లీ పాట్నాలలో వి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలు.

బి. జైపూర్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీరు, మరియు జైపూరు బ్రాంచి.

సి. హైదరాబాదు సికింద్రాబాదులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచి లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం (ప్రభుత్వ ట్రెజరీ పనులు నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర బ్రాంచీలు.

డి. (సి) అంశంలో పేర్కొన్న బ్యాంకులు లేనిచోట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పైన పేర్కొన్న కార్యాలయాలు, లేక బ్రాంచీల నుంచి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

తీహారవాణి

బుధవారం, ఆగస్టు 22

విజయవాడ

ఉ॥ 11.45 చిత్రతరంగిణి 2.10 లోకంలోకాలన పాటలు, సా॥ 8.00 కథా, సమాజాలు పెరిగాలంటే మాతృభాషలో బోధన అవసరమా? చర్చ, 9.15 డి. ఎం. ఎస్. సి హిట్, స్వప్నమాధుర్యాలు వయోలిన్, క్రొవ్వడి వీణారావు: హృదయంగం. అన్నవరపు గోపాలం: మృదంగం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 8.10 కామాక్షి సుబ్రహ్మణ్యం, సా॥ 8.30 లలిత సంగీతం వి వీణాపాణి గుప్త, 8.45 మధుర స్మృతులు: రెంటచింతల

హైదరాబాద్—బి

ఉ॥ 7.05 భారతీయోపనిషత్ వివరణ. సా॥ 7.50 ఇతరరాష్ట్రాల సంస్కృతిపై అనువాదాలు, 8.35 పాప్ మ్యూజిక్‌లో నేడు. 9.30 బిలరాం వాడక: వీణారావు.

మద్రాసు—ఎ

ఉ॥ 7.45 అర్. కిలాపణి: గాత్రం, 12.04 పిలా కృష్ణమూర్తి. 2.30 కె సుబ్రహ్మణ్యం, వీణ సా॥ 5.04 ఎస్. రమణి, ఎస్. రవి కేణువు యుగళం. 9.45 హిందూస్థానీ సంగీతం: పద్మావతి రావు ఎట్యార్థిన్.

మద్రాసు—బి

ఉ॥ 7.15 పాశ్చాత్య సంగీతం. 7.45 రవీంద్ర సంగీత్. సా॥ 6.10 సంపత్కుమార్ వాటిక రిదమ్ టి. జానకిరాం. 9.15 వాల్ లైట్, 9.30 పాశ్చాత్య సంగీతం.

మీకు స్వాదము ప్రధానమైతే దాన్ని పొందండి ప్లేయర్స్ నేవీ బ్లూ యందు

ఐటిసి ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి ఒక నాణ్యమైన ఉత్పత్తి

అత్యధిక వెల: 50 పైసలకు 10
(స్థానిక పన్నులనుసారం)

NBC-1/73 TEL